DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 288 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

21—7—1958 సోమవారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

రేవు కార్మికుల వేతనాల హెచ్చింపు

న్రొత్త ఢిల్లీ, జులై 20

రేవు మరియు డాక్ పనివారల వేతనపు స్కేళ్లపై చౌదరి కమిటి చేసిన సిఫారసుల భారత ప్రభుత్వం ఆమోదించినది. వీరి వేతనపు స్కేళ్ళు 1957 అక్టోబర్ నుండి సవరింపబడగలవు.

ఈ న్రొత్త స్కేళ్ళక్రింద రేవు మరియు డాక్ పనివారల వర్గీకరించడంలో సంప్రదించుటకు ప్రభుత్వం వీరి ప్రతినిధులతోకూడు కొన్న ఒక కమిటీని వేసినది.

దారుష్షఫా మునిసిపల్ నియోజకవర్గం

హైదరాబాద్, జులై 21

దారుష్షఫా మున్సిపల్ నియోజకవర్గంనుండి నేడు నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక ప్రతినిధి ఎన్నుకోబడుతారు. కాంగ్రెస్ కార్పొరేటర్ మిర్జా బాబర్ బేగ్ మృతి వల్ల ఈ ఉప ఎన్నిక అవశ్యకత ఏర్పడినది.

ఈ స్థానానికి కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థి సయ్యద్ సాదుల్లా ఖాదరి. ఇతనుగాక ముగ్గురు స్వతంత్రఅభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరు శ్రీనివాసరావు, సయ్యద్ హసన్, బ్రిజ్‌లాల్ లు

102211

మధ్యపాశ్చాత్య క్లిష్టతల నివారణకు కృశ్చేవ్ ప్రతిపాదన

యుద్ధ ప్రమాదం లేదు

ఉంటే యీనాటికే తేలిపోయేదని అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ అభిప్రాయం

మిన్నెపోలిస్, జులై 20

మధ్యప్రాచ్య వ్యవహారాల్లో యిటీవలిసంఘటనలు యుద్ధానికి దారితీయవని అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నాడు. అమెరికా ప్రభుత్వం లెబనాన్‌కు సేనలుపంపాలని నిర్ణయించినప్పుడే యిందువల్ల యుద్ధ ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నదా అని ఆలోచించవలసి ఉంది అని కూడా నిక్సన్ అన్నాడు.

ఒకవేళ అమెరికా సేనలు లెబనాన్‌లో దిగడంద్వారా మరో దేశం కూడా యుద్ధచర్యలు కావించేందుకు ప్రోత్సహింపబడినట్లవుతుందనేట్లయితే అలాంటిది యీపాటికే జరిగిఉండాలిసింది. కాని మరో దేశమేదీ కల్పించుకోలేదు. కాగాయుద్ధప్రమాదం లేదని నిక్సన్ భావించాడు.

లెబనాన్‌లో అమెరికాజోక్యానికి సూయజ్ వ్యవహారంలో ఫ్రాంకో-బ్రిటిష్ జోక్యానికి తేడా ఉంది. ఫ్రాంకో బ్రిటిష్‌జోక్యం దురాక్రమణ క్రిందికివచ్చింది. లెబనాన్‌కుఅమెరికా జోర్డాన్‌కు బ్రిటన్ సేనల్ని పంపిందంటే ఆయా దేశాల అభ్యర్థనమీదనే అని నిక్సన్ అన్నాడు.

పొదుపు ఉద్యమానికి తోడ్పడండి

కార్మికులకు శ్రీ మురార్జి దేశాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 20

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జి దేశాయ్, న్రీల చిన్న మొత్తాల ఉద్యమ రాష్ట్ర సలహా సంఘము ఆజమాబాద్ పారిశ్రామిక ప్రాంతములో ఏర్పాటు చేసిన కార్మిక సమ్మేళనానికి నిన్న సాయంత్రము ప్రారంభోత్సవం చేస్తూ పొదుపును అలవర్చుకొని, శక్తికొలది చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి తోడ్పడవలసిందిగా కార్మిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, రాష్ట్ర సలహాసంఘ అధ్యక్షురాలు శ్రీమతి లలితా సచార్, శ్రీమతి జ్ఞానకుమారి హెడా, మహదేవ్ సింగ్, ఎం. ఏ. రషీద్ గారలుకూడ ప్రసంగించారు. శ్రీమతి వి. శ్యామలాదేవి వందన సమర్పణం చేశారు.

కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం

ప్రభుత్వం కుటీర పరిశ్రమలు సహకార ప్రాతిపదికపై అభివృద్ధి చెందేటట్లు దోహదం చేస్తుందని శ్రీ మురార్జి దేశాయ్ నిన్న జీరా బ్లాక్ పబ్లిక్ పారిశ్రామిక సహకార కేంద్ర సమావేశంలో అన్నారు.

కేంద్ర అధ్యక్షురాలు శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత అభ్యర్థనకు జవాబిస్తూ మురార్జి అలా అన్నారు. కష్టించి పని చేయడము నేర్చుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రావల్పిండి జైల్లో కాశ్మీర్ విముక్తి ఉద్యమ నాయకుల చర్చలు

ఇస్కిందర్ మీర్జాకార్యదర్శి కూడా హాజరు

లాహోర్, జులై 20

రావల్పిండి జైల్లో బందీలుగా ఉన్న కాశ్మీర్ విముక్తి ఉద్యమ నాయకుల సమావేశం నిన్న జరిగి దానికి హాజరైన పాకిస్థాన్ అధ్యక్షుడు ఇస్కిందర్ మీర్జా కార్యదర్శి ఖుర్రతుల్లా సాహెబ్ మధ్యప్రాచ్య పరిస్థితుల దృష్ట్యా ఇస్కిందర్ మీర్జాసందేశాన్ని వారికి అందజేసినట్లు తెలుస్తున్నది.

చౌదరీగులాం అబ్బాస్, కర్నల్ షేర్ మహమ్మద్ ఖాన్, కె. యు. ఖుర్షీద్, యూసుఫ్ సరాఫ్-వీరంతా రావల్పిండి జైలులో ఖైదీలు-పుంఛ్ జైలునుండి యీ సమావేశం కొరకు తేబడిన ఖైదీలు మాజీ రక్షణ మంత్రి రాజా హైదర్ ఖాన్, అజాద్ కాశ్మీర్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, ఖాజీ ఇల్లాహిబక్ష్‌లు, ప్రత్యేక ముపోలీసు జీపులో ఇంటినుండి రప్పింపబడిన ప్రస్తుత ఉద్యమ కార్యదర్శి ఎ. ఆర్. సఫర్‌లు యీచర్చలలోపాల్గొన్నారు.

కాశ్మీర్ విముక్తి ఉద్యమం జైట కొనసాగుతూనే ఉందని కోహాలాబ్రిడ్జి వద్ద, సైల్‌కోటవద్ద అరెస్టులు జరిగాయనీ వార్తలు వచ్చాయి.

(యు. పి. ఐ.)

ఇరాక్ ప్రభుత్వానికి హంగెరీఇండోనీషియాల పరిగణన

న్యూఢిల్లీ, జులై 20

హంగెరీప్రభుత్వం నూతన ఇరాక్ ప్రభుత్వాన్నిగుర్తించినట్లు నేడుబుడాపెస్టులో వెల్లడించబడింది.

లెబనాన్ జోర్డాన్‌లలో అమెరికా బ్రిటన్‌ల జోక్యాన్ని హంగెరీ ప్రభుత్వం నిరసించిందికూడా.

ఇండొనీషియా ప్రభుత్వం కొత్త ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించ నిశ్చయించినట్లు జకార్తానుండిశాజావార్త చేరింది.

"కేవలం బహిష్కరణలవల్ల సంస్థ పటిష్ఠంకాజాలదు"

విభేదాలకుగల కారణాల గ్రహించి నిర్మూలించి ఏకతను సాధించాలని మురార్జీ సలహా

హైదరాబాద్, జులై 20

కాంగ్రెస్‌వాదులు తమలో తాము కీచులాడటం మానుకొని విభేదాల విస్మరించకపోతే కాంగ్రెస్ పార్టికి అది ఆత్మవిధ్వంసనకరంగా పరిణమించగలదని కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి ఇక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు బాహ్యరూపంలోగాక అంతరంగికంగానే ఈ ప్రమాదము ఉన్నది. స్వార్థపరత, గ్రూపుతత్వాలు ఒకకాంగ్రెస్‌వాదిపై మరోకాంగ్రెస్‌వాది అవినీతి ఆశ్రిత పక్షపాతం బంధుప్రీతినిగూర్చి చేసుకొనే ఆరోపణలు మున్నగునవి సంస్థను బలహీనపరుస్తున్నాయని వీరన్నారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షకార్యదర్శులు రెండవ నాటి సమావేశంలో శ్రీ దేశాయి మాట్లాడుతూ పై విధంగా అన్నారు. దీనిలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఇతరమంత్రులు పి. సి. సి. అధ్యక్షులు పి రంగారెడ్డి పాల్గొన్నారు.

మొరార్జి దేశాయి ఇంకా యిలా ప్రసంగించారు:-

సాధారణంగా ప్రజలు కాంగ్రెస్ సానుభూతి కలవారు. కేరళ ప్రజలలోగూడా అధిక సంఖ్యాకులు కాంగ్రెస్‌వల్ల అభిమానం కలవారేను. కాంగ్రెస్‌వాదులు తమలో తాము కీచులాడుకొనడంవల్లనే కేరళ శాసన సభకు కమ్యూనిస్టులు మెజారిటీలో రాగలిగారు. ఆంధ్ర శాసనసభలో కాంగ్రెస్ అధిక సంఖ్యాకబలాన్ని కలిగిఉన్నది. దీనికి కారణం ప్రజాసేవయేను లేనిచో వారిని కమ్యూనిస్టులు ఓడింపగలిగి ఉండేవారు.

ఇక్కడి కాంగ్రెస్‌లోగూడా విభేదాలు కొందరు క్రమశిక్షణారహితంగా వ్యవహరించడం ఉన్నది. వీనికారణాలు తెలిసికొని నిర్మూలింపవలెను. భిన్నాభిప్రాయాలు కలవారిని క్రమశిక్షణా రహితంగా ప్రవర్తించినవారిని సంస్థనుండి తొలగించినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు, ఇందువల్ల సంస్థలో ఐక్యతను సాధింపలేము.

సంస్థ నాయకులు మరియు కీలక స్థానాలలోఉన్నవారిపై గొప్పబాధ్యత ఉన్నది. వానిని వారు సక్రమంగా నిర్వర్తించాలి. సంస్థ కార్యవర్గంలోకి ఎవరైన ఎక్కువ మెజారిటీతో ఎన్నికయినా, ఆ ఎన్నికలో తమను వ్యతిరేకించినవారిని ద్వేషభావంతో చూడగూడదు. వారి విశ్వాసాన్ని చూరగొనడానికి ప్రయత్నించాలి.

కాంగ్రెసు వాదులలో అధికారదాహం, పదవీకాంక్ష పెరుగుతుండటాన్ని విమర్శించారు. నాయకుడు అనగా పార్టీలో అందరి విశ్వాసాన్ని చూరగొనగలిగినవాడై ఉండాలి గాని, ఒక్క మెజారిటికి ప్రాతినిధ్యము వహించినంతమాత్రాన సరిపోదు. కాంగ్రెసు సజీవంగా, పటిష్ఠంగా ఉండాలంటే, పదవులలో గలవారు అధికారంలోకి రావడం మెజారిటి బలపరచినందువల్ల మాత్రమే కాదని, మిగతావారి సానుభూతిని, విశ్వాసాన్నిగూడ పొందాలని గ్రహించాలి. ప్రజాస్వామ్యమంటే నిస్పందేహంగా మెజారిటీ పరిపాలన అయినా అది వివిధ సిద్ధాంతాల విశ్వసించే ప్రజల దృష్టిలోకాని, ఒక పార్టీలో ఒకే ఆదర్శాలు కలవారి విషయమై కాదు. దీనిని ఆ విధముగా పార్టీ దృష్ట్యా నిర్వచించిన ప్రజాస్వామ్యానికి వక్ర భాష్యము చెప్పడమే కాగలదు. అందువల్ల ఏకాభిప్రాయాన్ని రాబట్టవలెను.

నేను కాంగ్రెస్‌లో ప్రవేశించినప్పుడు కనీసం ఒకరిద్దరు నన్ను వ్యతిరేకించేవారున్నా సంస్థలో అధికార పదవులకు రాగూడదన్న నియమాన్ని ఏర్పరచుకొన్నాను. నాయకత్వము ఒకరు కావాలని కోరుకొంటే వచ్చేది కాదు. నాయకత్వం ఒక భారం. అది ఎవరిమీదనైనా పడినచో వారు ఆ భారాన్ని తప్పించుకొన ప్రయత్నించరాదు. నాయకత్వ భారాన్ని వేసిన స్వీకరింపవలసినదేకాని తనకు తానైకోరి దాన్ని తెచ్చుకొనరాదు. అలాచేస్తే పతనం ప్రారంభమైనట్లే. నిజాయితీతో కష్టించి పనిచేసిన నాయకత్వం దానంతట అదేవస్తుంది.

నాయకులు ఆదర్శాన్ని సృష్టించాలి. మెజారిటీ గనుక నాయకుల్ని ఎన్నుకొన్న వారికి దాని ప్రతిఫలం ముట్టచెప్పనిచో ఆ గ్రూపు ఆ నాయకుణ్ణిమార్చి ఇంకొకర్ని గద్దెపైకి తెస్తుంది కాని ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగిన అట్టిది పొసగదు ఎవరూ తామే నాయకునిగా చేశామని చెప్పుకొనుటకు వీలుండదు. అట్టి స్థితిలో నాయకుడు స్వతంత్రంగా వ్యవహరించడానికి ధైర్యంగ పనిచేయడానికి అస్కారం ఉంటుంది. ఈఅంశం ఇతరులతోపాటు మంత్రులకుగూడా వర్తించగలదు.

పార్టీలో క్రమశిక్షణా రాహిత్యానికి కారణమేమిటో గ్రహించి వానిని నిర్మూలించకపోతే సంస్థ విధ్వంసం కాగలదు. ఏకాభిప్రాయాన్ని సాధించుటకు అన్నివిధాల కృషి చేసిన అందుకుతగుప్రతిఫలం కాన్పించకపోయిన మరొకరు అందుకు పూనుకొనవలెను సిద్ధాంతాలను వదలుకొనిగాని లేక ఒకరికిఒకరు లొంగిగాని రాజీనిసాధించడం సరియైనదికాదు. ఒకరిని ఒకరు దూషించుకొనడం లేక అసహ్యించుకొనడం కూడదు. పరితికార శాంతకూడదు. అందువల్లసంస్థదెబ్బతింటుంది

కాంగ్రెసు వాదులు ఆదర్శయుతంగాఉండాలి. ఐక్యంగా వ్యవహరించాలి. నిర్మాణాత్మకంగా పనిచేయాలి పెక్కు రాష్ట్రాలలో జిల్లాలనే వివాలు ఉన్నాయి కాంగ్రెసు వాదుల్లో స్వార్థపరత పెరిగిపోయినది. ఈ లోపాలను తొలగించడానికే కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చినది. దేశాన్ని సంఘటిత పరచినది. మన మంతా ఒకటేనని కేవలం మాటలు అన్నందువల్ల ప్రయోజనం లేదు

ఏకత్వంలో భిన్నత్వం కలదు. ఇప్పటికి ఆంధ్ర తెలంగాణా అని ఆలోచించేవారున్నారు. ఇదేవిధంగా గుజరాత్ సౌరాష్ట్రి అని మహారాష్ట్రి విదర్భ అని ఆలోచించేవారున్నారు. మనం దేశశక్తిని కలిగి విభేదాల విస్మరించి పనిచేయాలి. అధికారాన్ని చేపట్టడమే కాంగ్రెస్ ధ్యేయంకాదు. ప్రజాసేవ చేయడమూ, సక్రమ పద్ధతులద్వారా అధికారాన్ని చేపట్టడం

లెబనాన్ నుండి అమెరికా తన సైన్యాన్ని ఉప సంహరించు కోవాలి

భద్రతా మండలికి జపాను తీర్మానం

న్యూయార్క్, జులై 20

అమెరికా దళాల్ని లెబనాన్ నుండి ఉపసంహరించుకొని ఆ దేశ స్వాతంత్ర్యం పరిరక్షించబడడానికి తగు చర్యల్ని గైకొనాలని జపాన్ ఐక్య రాజ్య సమితిని కోరింది.

జపాన్ భద్రతా మండలికి సమర్పించిన తీర్మానములో లెబనాన్ రాజకీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించే చర్యల్ని గైకొనవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డును కోరారు.

లెబనాన్‌లోని ఐక్యరాజ్య సమితి పరిశీలకులు అమెరికా సేనలు ఉపసంహరించుకోబడిన తరువాత తమ పనిని కొనసాగించాలనికూడ అతీర్మానంలో కోరబడింది. డాగ్ హామర్షెల్డు తాను గైకొన్న చర్యలపై మండలికి నివేదించాలనీ, ఈ తీర్మానాన్ని అమలు జరపడంలో అమెరికా పూర్తిగా సహకరించాలనీ ఆ తీర్మానము విజ్ఞప్తి చేస్తున్నది.

తెలంగాణ త్వరలోనే ఆంధ్ర స్థాయికి వస్తుంది

తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని శ్రీ జె. వి.

మేడ్‌చల్, జులై 20

విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు మొన్న యిక్కడ కమ్యూనిటి హాలులో గ్రామీణ విద్యుచ్ఛక్తిప్రచారోత్సవం చేస్తూ తెలంగాణ త్వరలోనే ఆర్థికంగా ఆంధ్ర స్థాయికి రాగలదన్నారు. వెనుకబడిన తెలంగాణ సౌభాగ్య వంతమైన ప్రాంతంగా అభివృద్ధి చెందేటట్లు శక్తికొలది కృషిచేస్తానని మంత్రి హామీయిచ్చారు. విద్యుచ్ఛక్తి విషయమై ఎంతో అభివృద్ధి సాధించబడిందనీ రామగుండం థర్మల్ ప్రాజెక్టు హైదరాబాదు నగరానికి వచ్చేటట్లు త్వరలో విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలదన్నారు.

తెలంగాణలో ఈ సంవత్సరం 105 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభించినదన్నారు. భారతదేశంలో జీవన వ్యయ ప్రమాణం 28 శాతం పెరిగిందన్నారు. ప్రజలు తమ నేద్యపు నీటి అవసరాల్ని జిల్లా అధికారికి తెలియజేస్తే తగు చర్యలు గైకొనబడుతాయని ఆయన న్నారు.

జిల్లా కలక్టరు శ్రీ గురుస్వామి తదితర అధికారులతో మంత్రి యిక్కడికి వచ్చారు. పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ డి. శ్రీనివాస్ మంత్రిని సభికులకు పరిచయం చేశారు. పంచాయితీ కమిటీ అధ్యక్షుడు శ్రీ వెంకట రామరెడ్డి వందన సమర్పణం గావించారు.

పరిష్కృత సమస్యలు మళ్ళీ అపరిష్కృత మౌతాయి

తెలంగాణపై భూసంస్కరణల ప్రభావంపై శ్రీ ఉమ్మెత్తల

హైదరాబాద్, జులై 19

తెలంగాణ భూదాన సమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావు భూసంస్కరణల ముసాయిదా బిల్లుపై ఒక ప్రకటనచేస్తూ దానివలన తెలంగాణలో పరిష్కరించబడిన సమస్యలు అపరిష్కృతంగా తయారవడమనే తొలి ఫలితం కలుగుతుందన్నారు. ఆయనింకా యిలా అన్నారు.

"భూములు లేనివారికి పంచడానికి ఒక లక్ష ఎకరాల భూమి ఉంటుందని రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటరావు ప్రకటించారు. భూదాన కార్యకర్తలు వాలంటరీ విరాళాల ద్వారా యిప్పటికే 2 లక్షల ఎకరాల భూమిని సేకరించారు. దీనినిబట్టి ప్రభుత్వం అట్టి సంస్కరణల్ని అమలుజరపడం నిరుపయోగమని తేలుతుంది. అయితేపార్టీ రాజకీయాలు భూమి సమస్య పరిష్కారాన్ని సాధించలేవని స్పష్టపడుతున్నది.

"తెలంగాణలో 1950 నుండే భూసంస్కరణలున్నవి. అప్పటి హైదరాబాదు ప్రభుత్వం 8 లేక 4 లక్షల ఎకరాల భూమిని సంపాదించ అంచనా వేసింది. ప్రస్తుత బిల్లు తిరోగమనంలో ఉంది. ఈ సంస్కరణలవలన తెలంగాణలో భూకమతాల్ని మళ్ళీ నిర్ణయించవలసి వచ్చింది. భూస్వాములలో నిలకడ లేని స్థితి ఏర్పడుతుంది. దీనివలన వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుంది ప్రస్తుత ప్రభుత్వ సంస్కరణలు రాష్ట్ర ప్రజలకు ప్రయోజనకరంగా లేవు.

(ఎ. ఎన్. ఎస్.)

విప్లవంలో ఫైజల్ రాజు హత్య

ఇరాక్ ప్రభుత్వంచే వారంరోజుల దుఃఖం ప్రకటన

బెరూట్, జులై 20

ఇరాక్ విప్లవం సందర్భంగా బాగ్దాద్‌లో హత్య కావింపబడిన ఇరాక్ రాజు ఫైజల్‌పట్ల గౌరవ సంతాప సూచకంగా ఇరానియన్ ప్రభుత్వం వారంరోజులు దుఃఖాన్ని ప్రకటించింది.

శ్రీ సి. రాజగోపాలాచారి నేటి సాయంత్రం 6-30 లకు రాజాజీ ప్రశాపగిర్జీ కోతిలో కాన్సిలాఫ్ పబ్లిక్ ఒపీనియన్ ఆధ్వర్యాన జరిగే సభలో "ప్రస్తుత ప్రమాదస్థితి"నిగురించిప్రసంగిస్తారు. స్పీకర్ శ్రీ శాసేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

ఐదు ఆగ్రి రాజ్యాల అధిపతుల సమావేశానికి నెహ్రూ ఆహ్వానం

న్రొత్తఢిల్లీ, జులై 20

పశ్చిమ ఆసియా క్లిష్టతల నివారణకు అధినాయక సమావేశమును జరుపాలన్న కృశ్చేవ్ ప్రతిపాదనను ప్రధాని నెహ్రూ ఆహ్వానించారు.

సోవియట్ ప్రధాని పంపిన సందేశానికి సమాధానమిస్తూ ఇట్టి సమావేశం జరుపుటకు అంగీకారం కుదిరినయెడల తగిన స్థలం మరియు తేదీ నిర్ణయించడం కష్టసాధ్యం కాదని, శాంతి కొరకై ఇట్టి సమావేశానికి భారత దేశం అన్నివిధాలా తోడ్పడగలదని వ్రాశారు.

కృశ్చేవ్ భారత ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో మధ్యప్రాచ్య క్లిష్టతల పరిష్కారానికి యునైటెడ్ స్టేట్సు, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, ఇండియా దేశాల అధిపతులు మరియు సమితిప్రధాన కార్యదర్శి ఈ నెల 22వ తేదీన సమావేశంకావాలని ఒక ప్రతిపాదన చేశారు. ఈ లేఖ నేడే అందినది భారత ప్రధానికి ప్రపంచం నేడు అతి క్లిష్ట పరిస్థితిలోఉన్నదని, ఇట్టి సమావేశం క్లిష్ట సమస్యల పరిష్కారానికి అత్యవసరమని ప్రధాని నెహ్రూ తమ లేఖలో వివరించారు,

టర్కీ సరిహద్దులలో సైనికదళాలు

ఇస్తాంబుల్ జులై20,

సోవియట్, ఇరాక్, సిరియా సరిహద్దులలో టర్కీ తన సైన్యాన్ని కేంద్రీకరించినది. ఎట్టి విపత్తు వచ్చినా ఎదుర్కొనవలసిందిగా ఆసైన్యం కోరబడింది

అధినాయక సమావేశం

జరిగేటట్లు చేయాలని హమర్షెల్డుకు కృశ్చేవ్ విజ్ఞప్తి

మాస్కో, జులై 20

జులై 22వ తేదీన జెనివాలో అధినాయక సమావేశం జరగాలనే తన ప్రతిపాదనను బలపర్చి తానుకూడ హాజరవ్వాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డును కోరారు.

ఐసెన్‌హోవర్, మ్యాక్మిలన్, డిగాలి, నెహ్రూలకు కృశ్చేవ్ పంపిన సందేశం ప్రతిని సమితిలోని సోవియట్ ప్రతినిధి సాబొలేవ్ హామర్షెల్డుకు అందజేశారని 'టాస్' వార్తా సంస్థ పేర్కొన్నది

సమితి సభ్యులందరికీ ఆ సందేశం ప్రతిని అందజేయవలసిందిగా సాబొలేవ్ హామర్షెల్డును కోరారు.

హుస్సేన్‌కు ఫైసల్‌గతి పట్టగలదని హెచ్చరిక

బీరుట్, జులై 20

ఇరాక్ రాజు ఫైసల్‌కు పట్టినగతే తనకూ పట్టగలదు గనుక జాగ్రత్తగా ఉండవలసిందిగాజోర్డాన్ రాజుహుసేన్‌ను బాగ్దాద్ రేడియో హెచ్చరించినది. ఎక్కడ ఉన్నా ఆగతి తప్పదని రేడియో పేర్కొన్నది.

ముద్దు రామకృష్ణయ్య

రష్యాపర్యటన ముగించుకొని తిరిగి రాక

వరంగల్, జులై 19

టీచర్ల ట్రెయినింగ్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ ముద్దు రామకృష్ణయ్య రష్యాలో విద్యావిషయక పర్యటనను ముగించుకొని యిటీవల తిరిగి వచ్చారు. దీనితో ఆయన ప్రపంచంలోని ముఖ్యమైన దేశాలన్నిటిలో పర్యటించారు.

అన్నిరంగాలలో దేశ ప్రగతికి కారకమైన ఇంగ్లీషు

అధికార భాషగా కొనసాగింపబడాలని సదస్సు అభ్యర్థన

హైదరాబాద్, జులై 20

యూనియన్ లాంగ్వేజి కమిషన్ రెండవసారి సమావేశం హిందీ ప్రదర్శకులు కల్పించిన గందరగోళ పరిస్థితివల్ల నిర్ణీతకార్యక్రమాన్ని ముగించకముందే వాయిదాపడినది.

ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించవలెనను ప్రధాన తీర్మానం ప్రతిపాదించబడినప్పుడు దాదాపు వంద మంది హిందీ ప్రదర్శకులు నినాదాలువేసి గోలచేయమొదలుపెట్టారు ఇంగ్లీషు భాషను, రాజాజీని నిరసిస్తూ నినాదాలు చేశారు వీరు.

తమ అభిప్రాయాన్ని తెలుపుటకు ఇద్దరు ప్రదర్శకులకు అనుమతిఇవ్వగా వారు లేపికపైకివచ్చి మాట్లాడ మొదలు పెట్టేసరికి సదస్సు అనుకూలురు గోలచేశారు. నినాదాలు ప్రతినినాదాలు అధ్యక్షులు సదస్సును అనిశ్చిత స్థితిలో వాయిదా వేయుటకు బలవంతపరచినవి. రాజాజీ హాలు నుండి వెళ్ళిపోయినారు. గోలను నర్దుబాటు చేయడానికి పోలీసులు లోన ప్రవేశించి అందరిని వెళ్ళగొట్టారు. తర్వాత అధికార భాషా సదస్సు సమావేశమై తన కార్యక్రమాన్ని ముగించినది.

అధికార భాషాసదస్సు ఇంగ్లీషునే కేంద్ర అధికార భాషగా ఉంచాలని ఇందుకై రాజ్యాంగంలో అవసరసవరణను చేయాలని కోరినది. భారత జాతీయులలో కొందరి మాతృభాష ఇంగ్లీషు కావున రాష్ట్రాలలో చాలామంది ఇంగ్లీషును అవగాహన చేసుకోగలరు కావున ఇంగ్లీషును రాజ్యాంగపు 8వ షెడ్యూలులో గుర్తింపబడిన భారతీయ భాషగా చేర్చాలని యీ సదస్సు కోరినది.

హిందీ పరీక్షలందు ఉత్తీర్ణులు కాని ప్రభుత్వ ఉద్యోగులకు నష్టకరమైన నిబంధనల తొలగించాలని ఈ సదస్సు కోరినది.

దాదాపు 150 సంవత్సరాలనుండి ఇంగ్లీషు పరిపాలనా శాసన న్యాయ వాణిజ్యఅవసరాలకు మరియు అంతర్రాష్ట్రీయ భాషగాను వాడబడుతున్నది. భారతదేశం పరిశ్రమలు, సైన్సు, ఆర్థిక రంగాలలోను అంతర్జాతీయంగాను అభివృద్ధిని సాధించుటకు ఇంగ్లీషే కారణము. హిందీని బలవంతంగా రుద్దదలవడంపై కొన్ని రాష్ట్రాల ప్రజలలో వ్యతిరేకతగూడా కలదు. హిందీని రుద్దడంవల్ల దేశ ఐక్యతకు భంగం వాటిల్లకలదు. దీనిబదులు ఇంగ్లీషును కొనసాగించడమే సర్వోత్తమం.

కృశ్చేవ్ ప్రతిపాదన:

వివిధ వ్యాఖ్యానాలు

వాషింగ్టన్, జులై 20

అధినాయక సమావేశం జులై 22వ తేదీన జెనీవాలో జరగాలనే కృశ్చేవ్ ప్రతిపాదనను మాస్కో రేడియో ద్వారా తాము తెలుసుకొన్నామని అమెరికా విదేశాంగ శాఖ గత రాత్రి ప్రకటించినది.

అమెరికా లెబనాన్‌పై ప్రతిపాదించిన తీర్మానాన్ని రష్యా వీటో చేయకుంటే భద్రతా మండలిలోనే సమస్యకు పరిష్కారం లభించేదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఐసెన్‌హోవర్, డల్లెస్ గత రాత్రి సమావేశమై కృశ్చేవ్ ప్రతిపాదనను పరిశీలించాలని వైట్ హౌస్ ప్రతినిధి జేమ్స్‌హాగర్టీ అన్నారు.

అయితే ఐసెన్‌హోవర్‌కు అధికారికంగా కృశ్చేవ్ సందేశం యింకా చేరలేదట.

వాషింగ్టన్‌లోని అధికార వర్గాలు కృశ్చేవ్ ప్రతిపాదనకు ఆశ్చర్యం వెలిబుచ్చారు.

ఈ ప్రతిపాదనపై సెల్విన్ లాయిడ్ డల్లెస్ వాషింగ్టన్‌లో చర్చలు జరుపుతారట.

ఈ ప్రతిపాదనను బాగా పరిశీలించవలసి ఉన్నదని ప్యారిస్ వర్గాలు పేర్కొంటున్నవి. ఫ్రాన్సు యీ విషయమై బ్రిటన్‌ను సంప్రతించ గోరుతున్నది.

సోవియట్ ప్రధానికి తన ప్రతిపాదనలో లెబనాన్‌లో అమెరికా జోర్డాన్‌లో బ్రిటన్ జోక్యం వలన ప్రమాదకర పరిస్థితి తలెత్తగలదనీ దాన్ని ఎవరూ నిరోధించలేరనీ పేర్కొన్నారు.

సమితి వర్గాల భావం

న్యూయార్క్, జులై 20: మధ్యప్రాచ్య క్లిష్టత మిలటరీనుండి దౌత్యవర్గానికి మారినట్లు కృశ్చేవ్ ప్రతిపాదన తెలియ జేస్తున్నదని సమితివర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి.

అయితే సమితి ప్రధాన కార్యదర్శి హామర్షెల్డు తన కింకా అధికార ప్రతిచేరలేదని చెప్పికృశ్చేవ్ ప్రతిపాదనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

అధినాయక సమావేశంలో పాల్గొనుమని తనకు ఆహ్వానంరావడం యిదే ప్రథమమని ఆయనన్నారు.

కృశ్చేవ్ ప్రతిపాదనపై వివిధ నాయకులు మిగిలిన వారితో సంప్రతింపులు జరుపుతున్నారు.

తెలంగాణలో మరో 9 గీతసహకారసంఘాలు

ప్రారంభించ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జులై 19

ఈ సంవత్సరం తెలంగాణ ప్రాంతంలో మరో తొమ్మిది కల్లుగీత వారి సహకార సంఘాల్ని నెలకొల్పాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించినది. ఇప్పటికే ఏడు సంఘాలు పనిచేస్తున్నవి. అవి గతసంవత్సరం ప్రారంభించబడినవి.

ఎన్నుకోబడినప్రాంతాలలోని కల్లు దుకాణాలను ఛేలం వేయడానికి బదులుగా గత రెండేళ్ళ సరాసరి కిరాయికి ఈసంఘాలు నిర్వహిస్తాయి.

నవీన రకముల అందమైన చీరలు
పైషన్స్
పార్క్‌లేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258

ఆంధ్రలో హరిజనోద్యమ నిర్మాతలు

(శ్రీ డి. సంజీవయ్య)

"హరిజన" పదము మహాత్ముడు సృష్టించినది. కాని హరిజనోద్యమము మహాత్మునికి ముందే ప్రారంభమైనది. ఆంధ్రదేశములో ప్రముఖ నాయకులు కొందరు చాలా కాలము క్రిందటనే అస్పృశ్యతా దోషాన్ని గుర్తించి దానికి అనేకవిధముల ప్రతీకారము తలపెట్టిరి, పశ్చాత్తాపించి, ఆచరణలోకూడ పెట్టిరి. పెద్దయెత్తున సాంఘిక సేవ సాగించిన నాయకులు చాలమంది యీ దురాచారాన్ని ఏదోరూపంలో ప్రతిఘటించినవారే. వీరిలో ముఖ్యులు వీరేశలింగం పంతులుగారు, వేంకట రత్నం నాయుడుగారు. వీరు అస్పృశ్యతా నివారణయే ఒక ప్రత్యేక సమస్యగా, ఉద్యమంగా నడిపింపలేదు కాని, వారి సర్వతోముఖమైన కృషిలో ఆంతరంగికంగా ఇది వ్యాపించి ఉన్నది. సంఘంలోవున్న వివిధ దురాచారాలను నిర్మూలించి మానవులందరికీ సమానంగా సుఖం ఆనందం కలిగేటట్లు చేయవలెనని వారి ఆశయం. కార్యం, అన్యాయం, మూర్ఖత, అజ్ఞానం ఎక్కడ వున్నా వాటిని నిర్మూలించి వాటి వల్ల బాధపడుతూవున్నవారిని ఉద్ధరించడానికి తమ సర్వశక్తులూ ధారపోసిన మహానుభావులువారు. వీరేశలింగం పంతులుగారు అనేక నూతన పంథాలలో యీ కృషి సాగించి ఆదర్శప్రాయులైనారు. మనోజ్ఞములయిన కావ్యాలు, ఉపన్యాసాలూ ఇతర గ్రంథాలద్వారానే గాకుండా పాఠశాలలు వసతిగృహాలు మొదలయినవి నెలకొల్పి నిర్వహించడంవల్ల తమదైనందిన జీవితంలో శాంతిబోధిస్తున్న నీతిమార్గాలవలంబించి చూపించటంవల్ల, వారి కృషి ఫలప్రదమైనది. శ్రీ పంతులుగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ఆది ఆంధ్రులకొరకు స్థాపించిన పాఠశాలలే మొట్టమొదట వీరికి విద్యాసౌకర్యాలు చూపించటంలో దేశానికి ఆదర్శప్రాయాలయినవి

గాంధీ మహాత్ముడు హరిజనోద్యమం ప్రారంభింపగనే ఆంధ్ర నాయకులు సంపూర్ణోత్సాహంతో తమశక్తి కొలది దానికి దోహదం ఇచ్చారు. డా॥ అంబేద్కర్ ప్రభృతులు రెండవ రౌండ్‌టేబిల్ సమావేశములో అస్పృశ్య జాతులవారి ప్రత్యేక నియోజకవర్గాలు కావలెనని పట్టుబట్టటం, గాంధీమహాత్ముడు దానిని తీవ్రంగా ప్రతిఘటించి వాదించటం తర్వాత బ్రిటిష్ ప్రభుత్వమువారు "కమ్యూనల్ అవార్డు" అనే ప్రకటన చేసినంతనే మహాత్ముడు తాను దానిని ప్రాణాంతంవరకు ప్రతిఘటిస్తాననీ అందుకై తాను నిరశన వ్రతం ప్రారంభిస్తాననీ రామ్సే మ్యాక్డొనాల్డుగారికి వ్రాయటం దేశమంతటా తీవ్రమైన అలజడి కలుగజేసిన సంఘటనలు, మహాత్ముని ఉపవాసము ప్రపంచమంతటా చలనము కలిగింపటంవల్ల ఆయన వాదనలోని సత్యమును, బలమును గ్రహించి బ్రిటిష్‌వారు ప్రత్యేకనియోజకవర్గములకు విరుద్ధముగా నిర్ణయించారు. మహాత్ముడు ఉపవాస వ్రతమును చాలించిన తరువాత డా॥ అంబేద్కర్ ప్రభృతులతో పూనా ఒడంబడిక కుదిరింది. మహాత్ముని హరిజనోద్యమ ప్రచారం తీవ్రముగా ప్రారంభమయింది.

ఈ పరిణామంవల్ల కలిగిన చైతన్యం ఆంధ్రదేశంలో వెంటనే కార్యరూపం దాల్చింది. అప్పుడు రాజకీయ రంగంలో ప్రముఖులుగావున్న వారేకాక తదితరులుకూడా యీ ఉద్యమానికి సహాయపడసాగినారు. సభలూ, పత్రికలూ, యాత్రలుమొదలైన ప్రచారమార్గాలద్వారా హరిజనులకు సమాన హక్కులు చేకూర్చటానికి గొప్ప ఆందోళన బయలుదేరింది. ఏలూరులో జరిగిన ఏడవ ఆదిమాంధ్ర మహాసభలో పూనా ఒడంబడికను బలపరుస్తూ మహాత్ముని యందు సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానాలు చేయబడ్డవి. విజయవాడలో న్యాపతి సుబ్బారావు పంతులుగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర అస్పృశ్యతా నివారణ సభ జరిగినది. అప్పటికే, అనగా 1932 సంవత్సరం అక్టోబర్ పదహారవ తేదీన, ఆంధ్రరాష్ట్ర అస్పృశ్యసేవా సంఘం స్థాపింపబడింది. దీనికి కాశీనాథుని నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగాను, మాగంటి బాపినీడుగారు వర్తమాన కార్యదర్శిగాను, నరాలశెట్టి దేవేంద్రుడు, వేముల కూర్మయ్యగారలు సంయుక్త కార్యదర్శులుగాను ఉండిరి. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు తమ యీ అధికార ధర్మాలు నిర్వర్తించటంవల్లనేగాక పరివారవిధాల యీ హరిజనోద్యమానికి సహాయంచేశారు. వారు ప్రచురించే పత్రికలు, గ్రంథాలు మొదలైనవి హరిజన సంస్థలకు, గ్రంథాలయాలకు ఉచితంగా పంపుటయేగాక విశ్వదాతలైన పంతులుగారి సానుభూతి సహాయాన్ని విరివిగాపొందని హరిజన సంస్థలుగానీ, సేవకులుగానీ లేరనియే చెప్పవచ్చు.

జిల్లాలలో సంఘాలు

విజయవాడ సభలో స్థాపించబడిన ఆంధ్రరాష్ట్ర అస్పృశ్యసేవా సంఘం అఖిలభారత హరిజన సేవా సంఘానికి శాఖగా గుర్తింపబడ్డది. దీనికి లోబడి జిల్లాలలో సంఘాలేర్పడ్డవి. కొంతకాలం తర్వాతమాగంటి బాపినీడుగారితోనూ బి.ఎస్.మూర్తిగారు ఆంధ్రరాష్ట్ర సంఘానికి సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. వీరిద్దరు అస్పృశ్యతా నివారణోద్యమంలో నిరంతరంకృషిచేసి నాయకులుగాపేరుపొందారు. వీరుమద్రాసు ప్రభుత్వంలో కార్యదర్శి పదవులు పొందిన తర్వాతకూడా తమకృషిని సాగిస్తూనే వచ్చారు. బాపినీడుగారు అనేక మ్యూజికల్ లాంటర్న్ ఉపన్యాసాలు రాత్రియంతటాఇస్తూ హరిజనోద్యమాన్ని విరివిగా వ్యాప్తిలోకి తెచ్చారు. హరిజన గ్రంథాలయాలకొరకు వీరు 7,000కు పైగా పుస్తకాలు సేకరించారు. గ్రంథ ప్రచారణద్వారా, శాసనసభాకార్యక్రమంలోను వీరు అస్పృశ్యులనబడు వారికి చేసున్న సేవ ప్రశంసనీయం. ఇప్పటికికూడ వీరు వివిధ అధికార అనధికార సమావేశాలలో హరిజనులు మొదలగు వెనుకబడిన జాతుల సమస్యల పరిష్కారానికై శక్తివంచనలేక పాటుపడుచున్నారు.

ఇలాగే వేముల కూర్మయ్యగారు తొలినుండి హరిజనోద్యమానికి తమ సంపూర్ణ సహాయం ఇస్తూ వచ్చారు. వారు మద్రాసు ప్రభుత్వములో మంత్రులుగా యున్నప్పుడూ, ఇప్పుడు శాసన సభ్యులుగానూ, అనధికార ప్రముఖులుగానూ చేస్తున్న కృషిలోను హరిజన సమస్యలకే ప్రధాన స్థానం ఇస్తారు. వ్యవసాయాది పరిశ్రమల విషయంలోనూ సామాజికాభివృద్ధి, జాతీయ విస్తరణోద్యమాలలోనూ గ్రామీణులకు లభించే సహాయంలో హరిజనులకు సముచితమైన భాగం లభించేట్టుచూడడానికి వారు సర్వత్రా కృషిచేస్తున్నారు.

కాశీనాథుని నాగేశ్వరరావుగారి తర్వాత ఆంధ్రరాష్ట్ర హరిజనసేవా సంఘానికి చేబరవు రామదాసు పంతులుగారు అధ్యక్షులయినారు. 1933 లో మహాత్ముడు తన హరిజన యాత్రను ప్రారంభించటంలో ఆంధ్రరాష్ట్రంలోకూడ యీ ఉద్యమం మహోన్నతస్థాయి నందుకొన్నది. వందలకొలది ప్రచారకులు, ఆలయ ప్రవేశం, విద్యాశాలల్లో సమాన హక్కులు మొదలైనవి హరిజనులకు లభింపజేయటానికి నిర్విరామకృషి సాగించారు. పిఠాపురం రాజాగారి కళాశాలలో ఆది ఆంధ్రులకు ప్రవేశం కలుగజేశారు. గుడివాడలో గూడూరు రామచంద్రరావుగారు సేవాశ్రమం స్థాపించి హరిజనసేవకు ఆ ప్రాంతములో ఒక సుస్థిరమైన పునాదివేశారు. పెదపాలెంలో నల్లపాటి హనుమంతరావుగారు, బందరులో వేమూరి రాంజీరావుగారు, మోచర్ల రామచంద్రరావుగారు, డాక్టరు జోగయ్యశర్మగారు మొదలైన వారెందరో యీ ఉద్యమానికి చేయూత నిచ్చారు.

హరిజనోద్ధరణకు తీవ్ర కృషిచేసిన వారిసంఖ్య అపారము. ప్రముఖులైనవారిని కొందరినే పేర్కొనటానికి వీలుంటుంది. ఆంధ్రలో నాయకులు మహాత్ముని హరిజనోద్ధరణకై తన జీవితంలో ఆచరించిన ఆదర్శసూత్రాలనన్నిటినీ తానుకూడా ఆచరించిన వారున్నారు. హరిజన బాలబాలికలను పెంచుకున్నవారు, వారికి ఉచితంగా వివాహాదులేర్పాటుచేసి సహాయపడ్డవారు, వారితో కలసి వంక్తి భోజనాలుచేసి వారు ఎందరో ఉన్నారు. దేశభక్త కొండావెంకటప్పయ్య పంతులుగారు, ఉన్నవ లక్ష్మీనారాయణగారు, రాయసం వెంకట శివుడుగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు అనేక విధాల హరిజనోద్యమ విజయానికై పాటుపడ్డారు. ఉన్నవ లక్ష్మీనారాయణగారు తమ శారదా నికేతనంద్వారా హరిజన బాలబాలికలలో విద్యావ్యాప్తికి తోడ్పడడమే గాకుండా అనేక ఉత్కృష్ట గ్రంథాలు రచించి అస్పృశ్యతా దురాచారాన్ని పరిహాసాస్పదంగాచేసి చూపించటంలో అసమాన ప్రతిభ వెల్లడించారు. తెలుగు భాషలో మహోన్నతస్థానం పొందిన, వారి "మాలపిల్ల" అనే నవల, "నాయకురాలు" మొదలయిన ఇతర గ్రంథాలు గేయాలు, పాటలు, యీ వుద్యమానికాంతో చేదోడిచ్చినవి. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో వీరి సహాయంతో అనేక గ్రామాలలో హరిజనులకు విద్యాసౌకర్యాలు, మంచినీటి వసతులు, ప్రార్థనా మందిరాలు మొదలయినవి ఏర్పడినవి.

ఇంకా యీ వుద్యమానికి అండగా నిల్చినవారిలో కొందరిని యిక్కడ పేర్కొంటాను: శ్రీ చెరుకువాడ నరసింహపంతులుగారు, తమ అనర్గళ ధారలో హాస్యరసప్రధానమైన ఉపన్యాసాలిస్తూ రాష్ట్రం నలుమూలలా ప్రచారం సాగించారు. మంగిపూడి వెంకటశర్మగారు 'నిరుద్ధ భారతము" అనే పద్యకావ్యంలో హరిజనుల దుస్థితిని, కష్టనష్టాలను హృదయం కరిగేట్టు చిత్రించారు. కమతం పణ్ణుగంగారు తమ నందనారు హరికథలో ప్రజలలో హరిజనుల ఎడల సానుభూతి కలిగేట్లు చేశారు. నర్సాపురం తాలూకాలో మొట్టమొదట తల్లాప్రగడ నరసింహశర్మగారు సేవాదళాలు నెలకొల్పి హరిజన యాత్రలు దూరూరా సాగించారు, బంకపల్లిమల్లయ్యశర్మగారు, కనుమూరి ధర్మన్నకవిగారు, ఉండూరు [illegible] గారు, రాయిడు గంగయ్యగారు, మంగళగిరి రాఘవదాసుగారు, తలారిగోపాలరావునాయుడుగారు, ధారేటిగురువులుగారు; కనుమూరి వేంకట రాయుడుగారు, పెన్నేటిసత్యనారాయణగారుదుగ్గిరాలసూర్యప్రకాశరావుగారు, కల్లూరి సుబ్బారావుగారు, అన్నదాత ఆదినారాయణగారు, గొల్లపూడి సీతారామశాస్త్రిగారు, ఆచార్య రంగాగారు, స్వామి నారయణదాసుగారు, పొట్టి శ్రీరాములుగారు మొదలగువారు పెక్కుమంది ఆంధ్రదేశమంతటా అస్పృశ్యతా నివారణకై పాటుపడ్డారు. ఈ కృషి ఫలితంగా అనేకచోట్ల హరిజనులకు వివిధ సౌకర్యాలు ఏర్పడుకూడ వచ్చినవి. హరిజన సేవా సంఘంవారు చెరువులూ, బావులూ త్రవ్వించారు. వసతిగృహాలు సాంకేతిక విద్యాసంస్థలు, రాత్రి పాఠశాలలు మొదలైనవి నెలకొల్పారు. కొన్ని జిల్లాబోర్డు పాఠశాలలలో హరిజనులకు ఉచిత విద్యాసౌకర్యాలు లభించినవి. హరిజన విద్యార్థులకొరకు ప్రత్యేక గ్రంథాలయాలు బయలుదేరినవి. మద్రాసు ప్రభుత్వం వారు హరిజన వసతి గృహాలకు ధన సహాయం చేయడమేకాక హరిజనులకు అధికార సంఘాలలో ప్రాతినిధ్యంకూడా ఏర్పరచారు. ఆంధ్రదేశంలో స్థాపింపబడ్డ హరిజన బాలికావసతిగృహాలవంటివి భారతదేశంలో మరి ఎక్కడాలేవు. ఆరోజుల్లో అనేకచోట్ల, నవర్లలూ, హరిజనులూ కలిసి సంయుక్త సభలు జరుపుతూ ఉండేవారు.

అన్నివిధాల ఆంధ్ర నాయకులు తీవ్ర కృషి జరిపి తన పీఠికి పాత్రులయినారని మహాత్ముడు ఆంధ్రదేశ హరిజన యాత్రను జరిపే ముందూ తర్వాతకూడా సూచించారు. యాత్ర ప్రారంభించేముందు బాపినీడుగారికి ఒకలేఖవ్రాస్తూ గాంధీజీ యిలా అన్నారు. "ఆంధ్ర దేశంలో గొప్ప ఫలితాలు కనపడతవని నావిశ్వాసం- భూరి విరాళాలే కాకుండా చిత్తశుద్ధితో స్వార్థత్యాగులైన హరిజన సేవచేసేవారు చాలామంది కూడా లభించవలెను."

గాంధీజీ 1933 డిశంబరు 16 వ తేదీన ఆంధ్రదేశ యాత్ర ప్రారంభించి 1934జనవరి 4వ తేదీన ముగించారు. పదిజిల్లాలు పర్యటించి లక్షల కొలది గుమిగూడిన మహాసభలలో ఉపన్యసించి తమ సందేశాన్ని అందజేశారు. హరిజన నిధికి రు. 99000లు వసూలుచేసి, దీనిలో రు. 50,000లు జిల్లాలలోని హరిజన నిధులకే యిచ్చివేశారు. యాత్ర ముగించిన పిదప హిందూపూరులో ఉపన్యసిస్తూ మహాత్ముడిలా అన్నారు. 'గంజాము, కర్నూలు జిల్లాలు తక్క మిగిలిన ఆంధ్రదేశమంతటా పర్యటించాను. అస్పృశ్యతాపిశాచం మృత్యుశయ్య మీద మూలుగుతూ ఉన్నట్లు నాకనిపించింది."

ఇంతటి గొప్పఫలితం సంపాదించిన మన నాయకులు నిజంగా ప్రశంసార్హులు.

(ఆల్ ఇండియా రేడియో సౌజన్యంతో)

పంజాబులో నిలోఖేరీలోని రైతులు వరినాటుతున్న దృశ్యాన్ని చిత్రంలోచూడవచ్చును. ద్వితీయ ప్రణాళిక అంతం నాటికి జపాను పద్ధతి ప్రకారం 80 లక్షల ఎకరాల భూమిని సాగు చేయాలని లక్ష్యం నిర్ణయించబడింది.

ఇతరుల దృష్టిలో అమెరికన్‌లు

--- : శ్రీ జి. ఎల్. మెహతా

అమెరికాకు కొత్తగా వెళ్ళినవారిని సైతం అమెరికను ప్రజల స్నేహ వాత్సల్యాలు యిట్టే ఆకర్షిస్తాయి. అమెరికా దేశంయొక్క విస్తీర్ణం, అక్కడి అభివృద్ధి కృషిని చూచి వరాయివారు ముగ్ధులు కాకతప్పదు. అమెరికనులు అతిథి మర్యాద బాగా తెలిసినవారు. దనువుగా వ్యవహరించడమేగాక ఎంతో ఔదార్యవంతులు. బయట ప్రపంచ విషయాలను తెలుసుకోవాలన్న ఆసక్తి వారిలో ఎక్కువ. వారు ఉత్సాహ వంతులు, ఆశాజీవులు, దృఢ విశ్వాసాలు కలవారు. అమెరికనులను కలుసుకున్నప్పుడు ఏం, కులాసాగా వున్నారా? అని మనం ప్రశ్నిస్తే, ఏదో కాలక్షేపం చేస్తున్నాను, ఇంకా బ్రతికే వున్నాను అన్న సమాధానాలు ఎన్నడూ రావు. హాయిగా, చాల హాయిగా వున్నాను. నా జీవితంలో యింత హాయిగా యింతకు ముందెన్నడూ లేను అని సమాధానం చెపుతారు. అది లాంఛనం కోసం చెప్పే సమాధానం కాదు. అమెరికనుల ఆత్మవిశ్వాసానికీ, ఆశాజీవితానికీ అది [illegible] కొలతిబద్ధ. కష్టంగా [illegible] పెంటనే చేస్తాం. అసాధ్యమైన వాటిని సాధించడానికి కొంత వ్యవధి పడుతుంది. అన్న అమెరికనుల నినాదం శుష్క నినాదం కాదు. సాంకేతిక అభివృద్ధిని, సిరిసంపదలను సాధించిన అమెరికనుల మనస్తత్వాన్ని అది వ్యక్తం చేస్తున్నది. అమెరికనులు గడచిన కాలాన్ని గురించి ఎన్నడూ విచారించరు. వారికి భవిష్యత్తే ముఖ్యం. నిజానికి అమెరికనులకు చెప్పుకోదగిన గతచరిత్ర లేనేలేదు. అమెరికను ప్రజలు కార్యశూరులు. వారిది ఎక్కువగా ఇంజనీరింగు మనస్తత్వం. కొత్త విషయాలను కనుగొనడం, వాటికి సంబంధించిన ప్రయోగాలు చేయడం, కొత్తగా కనుగొన్న వాటిని సక్రమంగా వినియోగించడం, వాటిని అభివృద్ధి చేయడంలో వారికి వారే సాటి. వారికి మాటల కంటే చేతలు ముఖ్యం. కొత్త విషయాలను తెలుసుకోడానికి నిరంతర అన్వేషణ సాగిస్తూనే వుంటారు. యాంత్రిక విషయాలపట్ల వారికి అభిరుచి ఎక్కువన్నంత మాత్రాన అమెరికాలో మేధావులుగాని పరిశోధకులు గాని లేరని అనడం లేదు. అమెరికా యీనాడు యింతటి ఉచ్చదశలో వుండడానికీ, యింతటి అభివృద్ధిని సాధించడానికి ప్రధాన కారణం అమెరికను ప్రజల ధీశక్తి అనే చెప్పాలి. అపజయాన్ని వారు అంగీకరించరు. ప్రకృతి శక్తులను స్వాధీనం చేసుకోడానికి నిరంతర కృషిని వారు సాగిస్తూనే వుంటారు.

సాటిలేని సౌభాగ్యం

అమెరికా అతి స్వల్ప వ్యవధిలోనే శక్తిమంతమైన దేశంగా రూపొంది, విశేష సంపదను సాధించింది. ఉత్పత్తులను శరవేగంతో పెంపొందించింది. అమెరికనుప్రజల యీనాటి జీవనప్రమాణం ప్రపంచీయంతటలోను అత్యున్నతమైనది. అమెరికా జనాభా ప్రపంచజనాభాలో నూటికి6½ వంతులుఅయితే ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తులలో నూటికి50 వంతులుఅమెరికాలో ఉత్పత్తి అవుతున్నాయి అమెరికాలోనగటు సాలు సరిఆదాయం తలకు 2 వేల డాలర్లు అనగా 10,000 రూ. లు, భారతదేశంలోని సగటు సాలుసరి ఆదాయము తలకు 280 రూ.లు. అమెరికాలో విడి వ్యక్తుల క్రిందగల మోటారుకార్ల సంఖ్య 5 కోట్లు. ఇవిగాక వ్యాపార రంగంలో ఒక కోటి కార్లు వున్నాయి. ఆ దేశంలో సుమారుగా కోట్ల టెలిఫోనులు, 4కోట్ల రేడియోలు, 4 కోట్ల టెలివిజను సెట్లు వున్నాయి. నూటికి 95మంది విద్యుచ్ఛక్తి సౌకర్యాలను అనుభవిస్తున్నారు. [illegible] 17 కోటి జనాభాలోను అత్యధిక సంఖ్యాకులు జీవిత సౌకర్యాలను, సుఖాలను అనుభవిస్తున్నారు. సామాన్య ప్రజల ఉత్సాహం, చొరవ, పనియందుగల ఆసక్తి, ఉచిత సంస్థలు, సాంకేతిక విజ్ఞానాలతోనే ఈ అభ్యుదయాన్ని వారు సాధించారు.

హెచ్చు ఉత్పత్తులను సాధించి అధిక ఆదాయాన్ని పొందుతున్నంత మాత్రాన అమెరికా ప్రజలు దివ్యసౌధాలపై అంతస్తులలోకెక్కి కూర్చునీ, రోడ్లమీద పెద్ద కార్లలో ఎక్కి షికార్లు కొడుతూ, హాలీవుడ్ సినీమా తారల లాగ పెళ్ళి తర్వాత పెళ్ళి చేసుకుంటూ కూర్చుంటారని అనుకోకూడదు. అమెరికనులకు తమ కుటుంబాల మీద, ఇండ్లమీద ప్రేమ ఎక్కువ. వారు బాగా కష్టపడి పని చేస్తారు, మనుష్యులు పనిచేయడం కంటే యంత్రాలతో పనిచేయడం ఆ దేశంలో ఖర్చు తక్కువ పని. అందుకని వారెప్పుడూ అన్నిపనులు యంత్రాలతో చేయడానికి కృషి చేస్తూ వుంటారు. అమెరికనులలో సామాన్యులు, ధనాఢ్యులు కూడా బండపనిని మనుష్యులు చేయడానికి అంగీకరించరు. దక్షిణ రాష్ట్రాలలో తప్ప, ఇళ్ళలో నౌకర్లు అనేవారు వుండనే వుండరు. ఇంటి చాకిరి అంతా ఎవరికివారు చేసుకోవల్సిందే. భర్త, భార్య, సంతానం అందరూ కలిసి ఇంటి పనిని చేస్తారు. వంట చేయటం దగ్గరనుంచి పాత్రలను కడగడం దాకా వారే చేసుకుంటారు. ఇళ్లు వూడ్చడం, బట్టలు ఉతకడం, మొదలైనవాటినికూడ వారే చేస్తారు. అయితే వీటన్నింటికీ ఎక్కువగా యంత్రాలనే వుపయోగిస్తారు. వినా యీ పనులు చేయడం గౌరవానికి భంగమని వారెన్నడూ భావించరు.

ఈ మాదిరి ప్రవర్తనకి గాఢమైన కారణం వుంది. సమానావకాశాలు కల్పించి, తమపట్లన్యాయంగా వ్యవహరించే పక్షంలో వ్యాపారంలోగాని పరిశ్రమలలోని వృత్తులలోగాని ఉచ్చస్థాయి నందుకోగలమన్న విశ్వాసం అమెరికనులకు పూర్తిగా ఉంది. ఇంజను డ్రైవరుగా జీవితం ప్రారంభించి అమెరికాప్రెసిడెంటు కార్యాలయములో ఉన్నతోద్యోగాలు పొందినవారు, ఆఫీసులో జవానుగా చేరి లక్షలు విలువ చేసే వ్యాపార సంస్థ అధిపతిస్థానాన్ని పొందినవారు ఆ దేశంలో అనేకమంది వున్నారు.

బాగాకష్టపడి డబ్బునంపాదించి, సుఖప్రదమైన జీవితాలను గడిపినా అమెరికనులకు ధనాన్ని విపరీతంగా నిలవచేయడం అంటే రుచించదు. ధన సంపాదన ముఖ్యంగాని నిలవ చేయడం అంత ముఖ్యం కాదని ఒక బ్రిటిషు సాంఘిక శాస్త్ర ప్రవీణుడు అమెరికనులను గురించి చెప్పాడు. వ్యక్తిగతంగాను, సంఘం పరంగాను అమెరికనుల ఔదార్యం ప్రతి విషయంలోను వ్యక్తమౌతుంది. ఆదాయాలు పైనలు లెక్కపెట్టుకోకుండా ధారాళంగా విరాళాలు అమెరికనులు యిచ్చినట్లు ప్రపంచంలో మరెవ్వరూ యివ్వరు, వారికి డబ్బు ఎక్కువ వుండడం వల్ల యింతటి త్యాగం చేస్తున్నారనడానికి వీలు లేదు. కొందరు తమ స్వీయ సుఖాన్ని త్యాగం చేసే దానధర్మాలు చేసిన సందర్భాలున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, విశ్వవిద్యాలయాలు. విడి వ్యక్తులు అట్టి సందర్భాలలో సహాయము చేయడానికి వెనుకంజ ఎన్నడూ వెయ్యరు. 1923 లో భూకంపం వచ్చి, టోకియో నగరం చాలవరకు నాశనమైతే, జపాను ప్రజలముఖాలను ఎన్నడూ చూడని అనేకవేలమంది అమెరికనులు ఆనగర పునర్నిర్మాణానికి ధన సహాయం చేశారు. మొదటి ప్రపంచ సంగ్రామం తర్వాత యూరప్‌లో అనేక లక్షల మందికి సహాయంచేయడం జరిగింది. తమకు న్యాయమని తోచిన వాటికి [illegible] అమెరికనులు [illegible] ఆలోచించరు. భౌతిక విజయాలు అమెరికనులకు ప్రధానమే అయినా సామాన్య ప్రజలవట్ల వారికి సానుభూతి సద్భావాలు హెచ్చు.

అమెరికను ప్రజల నిత్యజీవితం అతి వేగంగా సాగిపోతుంది. ఉన్నత జీవన ప్రమాణాలను నిలబెట్టడం కోసం వారు సాయంతప్పలా కృషి చేస్తారు. అమెరికనులు సంపూర్ణమైన సుఖాన్ని అనుభవిస్తున్నారు. కారు షికార్లు, ఉపన్యాసాలు, విందులు! వినోదాలు, వినోద యాత్రలు, అన్నింటినీ అనుభవిస్తారు. జీవితం స్వేచ్ఛలతో పాటు సుఖం కోసం అన్వేషించడం ప్రజల హక్కుక్రింద గుర్తించిన రాజ్యాంగం అమెరికను రాజ్యాంగం ఒక్క టేనేమో. శతాబ్దాన్నించినప్పటినుంచీ పెరిగిపెద్దవాడై జీవితపు బాధ్యతలను స్వీకరించే వరకూ అన్ని సౌకర్యాలు కల్పించబడతాయి.

అమెరికా భారతదేశం కంటే వైశాల్యంలో ఒకటిన్నర రెట్లు ఎక్కువైనా ఒకే శాసనం, ఒకే సంస్కృతి, ఒకే భాష, గలిగివున్నది ఆచారాలలో తేడాలులేవు. ఆర్థిక సౌకర్యాలు ఎక్కువ. అమెరికను స్త్రీలలో పురుషులలోని లక్షణాలు చాలాభాగం కన్పిస్తాయి. కుటుంబంలో తల్లియొక్క స్థానం సంఘంలో స్త్రీలయొక్క ప్రాముఖ్యం గుర్తించబడ్డాయి. అమెరికాలో పెట్టుబడి మార్కెటులో నాల్గింట మూడు వంతులు అమెరికను స్త్రీలదంటే అతిశయోక్తి కాదు. జాతీయ సంపదలో వారిదే ఎక్కువభాగం అనేక మహిళా సంస్థలు జాతీయ వ్యవహారాలలో పాల్గొంటాయి.

పదిహేను సంవత్సరాల క్రిందట గత ప్రపంచ యుద్ధ సమయములో ప్రెసిడెంటు రూజ్‌వెల్టు ఒకచోట ప్రసంగిస్తూ యిది సామాన్య ప్రజల శతాబ్దం అన్నారు. సమాజ సంపద అపారంగా వుండడం, ప్రజల నిత్య ఉత్సాహాల ఫలితంగా ప్రపంచములో అన్ని దేశాలకంటే అమెరికా గొప్పదేశమైంది. ఇతర దేశాలలోని సామాన్య ప్రజలవలెనే అమెరికనులు కూడ ప్రశాంత జీవితాలను కోరుతున్నారు. అమెరికా సాతంత్ర్య ప్రకటనలో అబ్రహం లింకన్ పేర్కొన్నటువంటి "ఈ దేశ ప్రజలకేగాక యితరదేశాల ప్రజలుకూడ సుఖంగా వుండడానికి స్వేచ్ఛ యిస్తున్నది." అన్నమాటలు అమెరికనులకు అతి ముఖ్యమైనవి.

వరిసాగులో సోవియట్ కర్షకుల అనుభవాలు

[కజక్ రిపబ్లిక్‌లో జిల్ ఓర్డా ప్రాంతంలోని కర్మక్చి జిల్లాలో మూడో అంతర్జాతీయ సమష్టి వ్యవసాయ క్షేత్రంలో వరిసాగు చేస్తున్నారు. ఈ వ్యవసాయ క్షేత్రాన్ని మొదట ఏర్పాటుచేసినప్పుడు వరిపండించే భూమి 80,120 హెక్టేర్లకి, అంటే, రెండు మూడువందల ఎకరాలకి మించిలేదు. కాని అది ఏటేటా క్రమక్రమంగా వృద్ధి అవుతూ, ట్రంక్ కాలువ త్రవ్వకం పూర్తి అయ్యేసరికి బాగా పెద్దదయింది. 1956వ సంవత్సరానికి అప్పుడే 750 హెక్టేర్లు, అంటే 1875 ఎకరాల మేరభూమిలో వరి పండిస్తున్నారు. 1958లో 900 హెక్టేర్లు, అంటే 2,250 ఎకరాల మేర వరిసాగు చేస్తారు.

1944 వరకూ అనుసరిస్తూ వచ్చిన పాత వ్యవసాయపు పద్ధతుల్ని మానివేసి, అత్యాధునిక విధానాలు అమలుజరుపుతున్నారు. వరిపంటని ఎంత వరకూ ఎలాపెంచారో, పొలాల్లో కొత్త పద్ధతుల్ని ఎలా అమలుపరుస్తున్నారో తెలుసుకోడానికి, పాక్ చెన్‌ఐర్ నాయకత్వం కింద పనిచేస్తున్న బృందం సాధించినవే తార్కాణం. సమృద్ధంగా వరి పండిస్తున్నందుకు, పాక్ చెన్‌ఐర్‌కి, "సామ్యవాద కార్మిక వీరుడు" (హీరో ఆఫ్ సోషలిస్ట్ లేబర్) అనే బిరుదు యిచ్చారు. ఐర్ కథనాన్ని ఈ క్రింద వివరిస్తున్నాము.—సం॥]

మా సమష్టి వ్యవసాయ క్షేత్రంలో వరిసాగుచేసే మా బృందానికి 1940 నించీ నేను నాయకత్వం వహించి పనిచేస్తున్నాను. తొలి సంవత్సరాలలో మాకు యిచ్చిన 20హెక్టేర్ల భూమిలో అంటే 50 ఎకరాలలో, హెక్టేర్‌కి, అంటే 2నూరఎకరాలకి 2.2మొదలు 2.6 టన్నులవరకూ ధాన్యంపండించే వాళ్ళం. అతరువాత ఏటేటా క్రమక్రమంగా పంట పెంచుతూ వచ్చాం.

1954లో 125ఎకరాల క్షేత్రంలో రెండున్నరఎకరాలకి నాలుగుటన్నుల ధాన్యం చొప్పున పండించాం. యిదే క్షేత్రంలో దామాషా పంటని 1955లో 5.7 టన్నులకి పెంచాం. యిందులో 62½ ఎకరాల భూమిలో హెక్టేర్‌కి ఎనిమిది టన్నులుకూడా పండింది.

మా ప్రాంతంలో వాతావరణం వరిసాగుకి అనుకూలమైనది. పుష్కలంగా వెలుగూ వేడిమి ఉన్నాయి. సాగునీరు నీర్-దరియానదివల్ల ధారాళంగా లభిస్తుంది. వేసవి కాలములో వర్షం పడదు; ముఖ్యంగా అకురాలు కాలంలో పడదు. మొక్క నాటిన తరవాత పంట కోతకి వచ్చేవరికి నూట యిరువై నూటనలభై రోజులు కూడా పట్టే వరి విత్తనాల రకాలకి కూడా ఈవాతావరణం,ఈపరిస్థితులూ అనుకూలంగా ఉన్నాయి.

విత్తనాల నాణ్యం

ఏడాది పొడుగునా పంట ఎక్కువ సాధించాలనే మాకృషి, వరి విత్తనాలను గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకునే వాళ్లం. విత్తనాలు జాగ్రత్తగా ఎంచి తీసుకుంటాం. విత్తనాల మళ్ళలో రకరకాలవి విడివిడిగా ఉంచుతూ, మళ్ళలో కలుపుతియ్యడానికి ఎంతో శ్రద్ధచూపుతాం. శీతకాలంలో విత్తనాలు [illegible] జాగ్రత్తగా ఎంచి నాణ్యమైనవి తీస్తాం. ఈ విత్తనాలని నిల్వ చేసేముందు, వడ్లు పరిశుభ్రంచేసే మరలో శుభ్రపరచి, చక్కగా తడి అరబెడతాం. విత్తనాలు మంచివైతే మొక్కలో బలం ఉంటుంది; పురుగులూ పుళ్ళూ నులువుగా అంటవు. ప్రతికూల పరిస్థితులలోకూడా నిలవగలుగుతాయి.

పరిపాలాలకి నీరు

వరిపాలాలకి నీరెక్కించే పద్ధతి ఎంతో ముఖ్యం. మొక్కలు నాటిన తరవాత నేల తడుపుతాం. అయితే మొలక పూర్తిగా లేచేవరకూ నీరు పొర్లేటంతగా ఎక్కించం. మొలకకి మూడో పరక వేసినప్పుడు మడిలో నీటిమట్టం కొద్దిగా క్రమంగా పెంచుతాం. మొక్క లేచే సమయానికి నీటి మట్టం పది పన్నెండు సెంటి మీటర్ల దాకా పెంచి, పంట కారుకిపచ్చేదాకా అమట్టం ఉండేలా చూస్తూవుంటాం.

బోదెలలోకి మళ్లించే అనవసరపు నీరు, తెర్లించిన మొత్తం నీటిలో నూటికి అయిదువంతులకి మించదు. మడి అంతటా నీటిమట్టం సమంగా ఉండేవిధంగా చూడ్డానికి, ప్రతి ఏడాదీ నేల చదునుచేస్తూ ఉంటాం. మొక్కలు నాటేనేల నెరియల మట్టములో తేడాలు మూడుసెంటిమీటర్లకి మించనివ్వం. మొదట నేల పొడిగా ఉన్నప్పుడూ, తరవాత నీరు ఎక్కించినప్పుడూకూడా, ఈపని అంతా చేత్తోనే చేసేస్

రేడియో నాటకాల రచన

(శ్రీ బల్వంత్ సింగ్ ఆనంద్)

యువ నాటికా రచయితలు కష్టపడి వ్రాసిన నాటికలేవైనా ఆకాశవాణి తిరగ్గొడితే, వారి మనస్సుకు కష్టం కలగడం సహజమే. తాము పడిన శ్రమంతా వృథా అయిందనీ, తమ ఆశ నిరాశ అయిందనీ వారు భావించడంలో పొరపాటు లేదు. ఇలా వారి రచనలను తిరగ్గొట్టినప్పుడు వారిలో కొందరు సంజాయిషీ ఇమ్మని అడుగుతూ ఉత్తరాలు వ్రాస్తారు. కొందరు భగ్నహృదయులై అసలు రచన సాగించడమే విరమించుకొంటారు. ఉద్రిక్తులైన మరికొందరు ఆకాశవాణి వొట్టి అసమర్థపు సంస్థ అనీ, సానుభూతి ఏకోశానా లేదనీ, యంత్రవతుగా పని చేయడమే దాని పని అనీ దుమ్మెత్తి పోస్తూ ఉత్తరాలు వ్రాస్తారు.

రేడియోకు నాటకాల కొరత

మరోవంక ఆకాశవాణి మంచి నాటకాల కోసం నిరంతరం ఎదురు చూస్తూఉంటుంది; ఆకాశవాణిలో మంచి నాటికలకు ఎక్కడలేని గిరాకీ ఉంది. కాని, ఎప్పుడో చెదురువాటుగా తప్పితే, మంచి నాటికలు దొరకడం లేదు. దేశం మొత్తం మీద లెక్క చూస్తే, ఆకాశవాణికి వారానికి 100 నాటికలు కావలసిఉంటాయి. వారమునకు నగటున ప్రతి స్టేషనుకు 30, 45 నిముషాల సేపు పట్టే దీర్ఘ నాటకాలు రెండు, 10, 15 నిముషాల సేపు పట్టే నాటికలు రెండు లేక మూడు అవసరమౌతూఉంటాయి. కాని, గిరాకీకి తగిన సరఫరా లేదు. అందువల్ల ఆకాశవాణి పాత నాటకాలనే పునః ప్రసారించడం లేక రంగస్థల నాటకాలకు, నవలలకు, కథానికలకు రేడియో నాటిక రూపములో అనుసరణలు తయారు చేసి, వాటిని ప్రసారించడం చేయవలసి వస్తోంది.

దేశంలో నిజంగా నాటక రచయితలకు కొరత ఏర్పడిందా? అని ప్రశ్నిస్తే, దానికి జవాబు చెప్పడము కష్టం. అనేకమంది నాటకాలు వ్రాస్తూనేఉన్నారు. కొందరు రంగస్థలానికీ, కొందరు రేడియోకు, కొందరు తమ రచనలను అచ్చులో చూసినంతసించడానికి, కాని, ఈనాటక ప్రయోగం ఏ సాధనంద్వారా జరుగుతోంది? రంగస్థలంద్వారానా, రేడియో ద్వారానా, మరి దేనిద్వారా? అనే విషయము మనస్సుకు పట్టించుకొని, ఆ సాధనంయొక్క స్వరూప స్వభావములను ఆకళించుకొన్న రచయితలు అరుదు. ఇక నాటకాన్ని రంగస్థలము మీద ప్రదర్శనకైతే ఒక విధంగాను, తెరమీద ప్రదర్శనానికైతే మరో విధముగాను, మైక్రోఫోను ముందు ప్రయోగానికైతే యింకో విధంగానూ రూపొందించవలసిఉంటుంది. ఒకే నాటకాన్ని మార్పులు చేయకుండా అన్ని విధాలుగాను ప్రయోగించడం సాధ్యం కాదు. కాబట్టి రేడియో యొక్క ప్రత్యేకావసరాలను గమనించి అందుకు అనుగుణంగా రేడియో నాటకాలను రూపొందించవలసిఉంటుంది.

రేడియో నాటకం: ఆకాశవాణి గోష్ఠులు

రేడియో నాటక ప్రయోగము పూర్తిగా ధ్వనిమీదనే ఆధారపడి ఉంటుంది. దుస్తులు, తంగాలంకరణ, దీపాలు, సెట్టింగులు ఏమీ ఉండవు. రేడియో నేత్రేంద్రియం మీద కాక, కేవలం శ్రవణేంద్రియం మీదనే ఆధారపడిఉంటుంది. శ్రవణేంద్రియంద్వారా అది ప్రేక్షకుల ఊహాశక్తిని రేకెత్తించవలసుంటుంది. మానవకంఠం, ధ్వనిచిత్రాలు, సంగీతము, యీ మూడే రేడియో నాటక ప్రయోగానికి ఆధారాలు. ఈ ఆధారాలనే ఊతగా గొని, శక్తిమంతంగా రేడియో నాటకాన్ని ప్రయోగించవచ్చును. అట్లా ప్రయోగించినపుడు అది ఒక ప్రత్యేక కళాసృష్టి అవుతుంది.

వెండితెరకు, రంగస్థలానికి కావలసిన సజ్జా సామగ్రినంతను విడనాడి, రేడియోయొక్క స్వరూప స్వభావాలపై దృష్టిని లగ్నం చేసినట్లయితే, అప్పుడు దాని అపారమైన శక్తిసామర్థ్యాలు ఆవిష్కృతములవుతాయి.

అప్పుడు నాటక రచయిత, రేడియో నాటకం ప్రయోగానికేకాక, కవిత్వానికీ, ఊహచిత్రణకుకూడా యెంతో అనువైనదని గ్రహించగల్గుతాడు. రేడియోశక్తిసామర్థ్యాలు, దాని పరిమితులు అవగాహన చేసుకోవడమే కాకుండా, నాటక రచయిత నాటక ప్రయోగ శిల్పాన్నికూడా అవగాహన చేసుకోవడం అవసరం.

ఆ విషయాలను బోధించడానికి ఆకాశవాణికికూడా ఒక పాఠశాల ఉండనే విషయం చాలామందికి తెలియదు. ఐతే, పాఠశాల అంటే, అది అబులలోని పోలీసు పాఠశాల, ఖడక పట్నాలలోని సైనిక పాఠశాల వంటిది కాదు. అది ఒక సమావేశస్థలం, రేడియో నాటకాల ప్రసారంలో ఆసక్తులైనవారు కలుసుకొనే చోటు. ఆడపాదడపా యీ పాఠశాల రేడియో నాటకరచయితల గోష్ఠులను ఏర్పాటు చేస్తూఉంటుంది. మొదటి గోష్ఠి 1956 లో ఢిల్లీలో జరిగింది. ఈ గోష్ఠికి అస్సాం, బెంగాలీ, గుజరాతీ, హిందీ, మరాఠీ, ఒరియా, ఉర్దూ, పంజాబీ భాషల నాటక రచయితలు హాజరైనారు. ఒక వారం రోజులపాటు వారు ప్రసంగాలు చదివారు. సమన్వయలను చర్చించారు. స్కూలు లైబ్రరినుంచి తెచ్చిన పాత నాటకాల రికార్డులు విని, వాటిలోని లోటుపాట్లను పర్యాలోకించారు. రేడియో నాటక క్రమ వికాసము, అభివృద్ధి, ఫిచర్ కార్యక్రమం, జానపద నాటకాలు, అనుసరణ తయారు చేయడంలో చిక్కులు, రేడియోలో సంగీత నాటకాలు, ధ్వనిచిత్రాలు, సంగీతాల సక్రమ వినియోగం, రేడియోలో ఊహచిత్రణ, వాస్తవికచిత్రణ, ప్రసారము మున్నగు వివిధ విషయాలను గురించి సభ్యులు పరస్పరం చర్చలు జరుపుకున్నారు.

1957 లో బెంగుళూరులో ఇటువంటి చర్చాగోష్ఠి మరొకటి యేర్పాటు చేయబడింది. దానికి తమిళము, తెలుగు, కన్నడం, మళయాళము భాషలకు చెందిన రచయితలు ఆహూతులైనారు.

ఐతే, యీ రెండు గోష్ఠులకు పెక్కు భాషల ప్రతినిధులు వచ్చారనీ, ఒక్కొక్క భాషకు కొద్దిమంది ప్రతినిధుల చొప్పునే ఆహ్వానించడానికే వీలైందనీ భావించబడింది. ఈ గోష్ఠుల వల్ల విశేష ప్రయోజనం కలిగే నిమిత్తం వాటిని ఒకటి, రెండు భాషలకు పరిమితం చేసి, ప్రతి భాషకు ఇతోధిక ప్రాతినిధ్యం లభించేట్టు చూడాలని నిశ్చయించబడింది. గుజరాతీ, మరాఠీ భాషలకు పరిమితమైన యిట్టి గోష్ఠి ఒకటి 1957 డిసెంబరులో బొంబాయిలో జరుపబడింది. ఆ గోష్ఠిలో ఒక నటుడు-నటి నటనను గురించి ప్రసంగం పత్రాలు చదివారు. రంగస్థలంమీద యెలా నటించాలో, మైక్రోఫోన్ ముందెలా నటించాలో రెంటికీ గల తేడా యేమిటో వారు వివరించారు.

ఈ గోష్ఠులలో వృద్ధ రచయితలు, యువ రచయితలుకూడా రేడియో నాటకాలు సాధించగల అనంత ఫలితాలను, వాటికి గల విస్తృతావధిని గ్రహించగల్గారు. విదేశీ సంస్థలు, సరఫరా చేసిన నాటకాల రికార్డింగులు విన్నారు; ఇతర నాటక రచయితలు చేస్తున్న ప్రయోగాలను ఆకళింపు చేసుకున్నారు. యువ రచయితలే కాక, యీ గోష్ఠులకు సుప్రతిష్ఠితులైన రచయితలు, శ్రీ రామకుమార్. వర్మ, శ్రీ ఉపేంద్రనాథ్ అశ్క్, శ్రీ ఎల్. జె, బెంప్రీ, శ్రీ పి. పద్మరాజు, సి. పి. మెహతా, శ్రీ వి. ఎస్. కనేట్కర్‌వంటివారు పెక్కుమంది హాజరు కావడం మాకు యెంతో సంతృప్తి కల్గించింది.

శ్రోతల ఇష్టత

సామాన్యంగా శ్రోతలకు ఎటువంటి నాటకాలు యెక్కువ యిష్టం అని యీ గోష్ఠులలో తరుచు ఒక ప్రశ్న వినబడుతూ ఉంటుంది. మా శ్రోతలఅభిరుచులపరిశోధనావిభాగము వారు యీ విషయమై పరిశోధన జరిపి తేల్చిందేమిటంటే, చమత్కృతి మంతమైన సాంఘిక నాటకాలంటే శ్రోతలకు యెక్కువ ప్రీతి అని, చారిత్రక నాటకాలు, సంగీత నాటకాలు ద్వితీయ స్థానాన్ని వహిస్తాయి. చాలాకొద్దిమంది మాత్రమే పౌరాణిక నాటకాలంటే మోజు పడతారు. అతిగా ఏడ్పులూ, శోకాలూఉండే నాటకాలు, రుగ్ణమనస్తత్వ సంబంధమైన నాటకాలంటే చాలా మంది శ్రోతలకు జుగుప్స. జీవితంలోని సుఖ సంతోషాలను చిత్రించే నాటకాలు చమత్కృతిమంతముగా ధారాళమైన శైలిలో వ్రాసినవి ఎక్కువగా జనాదరణ పొందుతున్నాయి

త్వరలోనే నాటక రచయితల చర్చాగోష్ఠులు యింకా అనేకము యేర్పాటు చేయబడుతాయి. వీటిలో దేశంలోని అగ్రగణ్యమయిన భాషలకు చెందిన నాటక రచయితలందరికీ ప్రాతినిధ్యం కల్పించబడుతుంది. ఫిచర్ రచయితలకుకూడా చర్చాగోష్ఠులు యేర్పాటు చేయబడతాయి. రేడియో వ్యాఖ్యాతలకు, వార్తలు చదివేవారికి శిక్షణ తరగతులేర్పాటు చేయబడతాయి.

ఈ చర్చాగోష్ఠుల వల్ల కలిగే ప్రయోజనాలను మదింపు చేయడం ఎలాగు?, వాటిని మదింపు చేయడమంటూ లేదనే చెప్పవలసి ఉంటుంది. ఈ గోష్ఠుల వల్ల రేడియో స్వరూప స్వభావాలు ఏమిటో?. దానికి అనుగుణంగా నాటకాలను యెలా రచించాలో మరింత నిశదంగా రచయితలకు బోధపడగలదని మాత్రం ఆశిస్తున్నాము. రచన అనేది నిర్మాణాత్మక కృషి. దానికి కొలమానము లేదు.

జాతీయ పరిశోధనాలయాలు

భవన నిర్మాణ కేంద్ర పరిశోధనా సంస్థ

తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యంగా ఉండే ఇళ్ళను నిర్మించేందుకు తగు పరిశోధనలు చేసి, ఉత్తమ ఫలితాలను సాధించడమే రూర్కీలోని భవన నిర్మాణ కేంద్ర పరిశోధనా సంస్థ లక్ష్యం. ఈసంస్థ 1950 వ సంవత్సరములో నెలకొల్పబడింది.

మానవుని అవసరాలలో అతిముఖ్యమైన విమూడు— ఆహారం, బట్ట, ఇల్లు. తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యవంతమైన ఇంటిని సంపాదించేందుకు మానవుడు ఎప్పుడూ తహతహలాడుతూ ఉంటాడు.

వేలాది సంవత్సరాలుగా అనేక నిర్మాణ పద్ధతులూ, నిర్మాణ సామగ్రిలూ వాడకంలో ఉన్నాయి. అయితే నేడు సాంకేతిక, విజ్ఞాన రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించబడినందున నాటి ఆ పద్ధతులూ, ఆ నిర్మాణ సామగ్రిలూ అప్పుడు అంతగా పనికిరావు.

సంస్థ కృషి

చవుక పనిముట్లనూ, కొత్తనిర్మాణ పద్ధతులనూ రూపొందించడమే యీ సంస్థ ఉద్దేశం. దేశంలో స్థానికంగా లభించే పదార్థాలను సద్వినియోగ పరిచేందుకు యీసంస్థ కృషి చేస్తుంది. ఆ యా స్థానిక పరిస్థితులలో అనేక సౌకర్యాలతో చాలాకాలం పాటు నిలబడే ఇళ్లను నిర్మించేందుకు యీ సంస్థ నిరంతరం పరిశోధనలు సాగిస్తోంది.

పబ్లిక్ వర్క్స్ శాఖ, పురపాలక సంఘాలూ, రైల్వేలూ, మిలిటరీ ఇంజనీరింగు మొదలైన శాఖల ఉపయోగార్థం ఒకే ఉత్తమ భవన నిర్మాణ పద్ధతిని రూపొందించేందుకు యీ సంస్థ కృషిచేస్తోంది. నమూనాల తయారీలోనూ, సరుకులూ, సాధనాల వినియోగంలోనూ కొంతకాలం క్రితం వరకూ బ్రిటిషుప్రమాణాలూ, అమెరికను ప్రమాణాలూ ఉపయోగించబడుతూ వచ్చాయి.

గ్రామీణ గృహ నిర్మాణం

మనదేశంలో ఇళ్ళను నిర్మించేందుకు బంకమన్నును విస్తారంగా వాడకము చేస్తున్నారు. అందువల్ల బంకమన్ను భౌతిక ధర్మాలను గురించి పరిశోధనలు జరిపి దాని ఉపయోగాన్ని పెంపొందించేందుకు యీ సంస్థ కృషి సాగిస్తోంది.

37 కోట్ల మన దేశ జనాభాలో నూరింట 80 వంతుల భాగం ప్రజలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. (మన దేశంలో మొత్తం 5 1/2 లక్షల గ్రామాలున్నాయి) గ్రామాలలో గృహ నిర్మాణం యింకా సమస్యగానే ఉంది. పైగా ఆ గ్రామాలలోనిఇళ్లలో 5 కోట్ల 40 లక్షలకు పైగా ఇళ్ళను తిరిగి నిర్మించవలసి ఉందని ద్వితీయ ప్రణాళిక పై ప్రణాళికా సమితి తయారు చేసిన నివేదికలో పేర్కొనబడింది

వర్షాకాలంలో గ్రామ ప్రాంతాలలో నిమట్టి గోడలు పడిపోకుండా సంరక్షించేందుకు పూయదగు రంగులను గురించి కూడా యీ పరిశోధనా సంస్థలో కృషి సాగుతోంది.

చవుకగా మేలిరకం ఇటుకలు

ఇప్పుడు మన దేశంలో సాలీనా 20 కోట్ల రూపాయల విలువైన 500 కోట్ల ఇటుకలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా వేయబడింది. వీటిలో చాలా భాగం చేతితో తయారుచేయబడినవే. అందువల్ల అవి ఆకారంలో అయితేనేం, బలంలో అయితేనేం, సమానంగా ఉండవు. వీటిలో నూటికి 25 వంతుల వరకూ ఇటుకలు పనికిరాకనిరుపయోగమవుతున్నాయి

ఈ ప్రాచీన కుటీర పరిశ్రమను ఆధునికీకరించేందుకు యీ సంస్థ కొన్ని కొత్త పద్ధతులను రూపొందించింది. ఇసుక, సున్నం,వంటి ముడి పదార్థాలను కలిపే నిష్పత్తిని మార్చి ఇటుకలు ఎక్కువ బలిష్ఠంగా ఉండేందుకు యీ సంస్థ కృషి చేసింది-

యంత్రాల ద్వారా ఇటుకలను ఉత్పత్తిచేసే విషయమై యీ సంస్థ పరిశోధనలు సాగించి, ఒక యంత్రాన్ని రూపొందించింది- సమాజ వికాస కేంద్రాలకు యీ యంత్రాలు ఎంతో ఉపయోగకరం కాగలవు- ఈ యంత్రాన్ని నడపడానికి నలుగురు మనుష్యులు కావాలి- 8 గంటలలో ఆ యంత్రం రెండువేల ఇటుకలను ఉత్పత్తి చేస్తుంది- సిమెంటు, ఉక్కు మొదలైన సరకులు కొరతగా ఉన్నందున ప్రిస్ట్రెస్డ్ కాంక్రీటు వాడుకను పెంపొందించేందుకు కూడా యీ సంస్థ కృషి సాగించింది-

[పైచిత్రం భవన నిర్మాణ కేంద్ర సంస్థలోని ఒకదృశ్యం-]

ఆఫ్గన్ ప్రధాని దాద్ అమెరికా పర్యటన సమాప్తి

న్యూయార్క్, జులై 19

ఆఫ్గన్ ప్రధాన మంత్రి మహ్మద్ దాద్ అమెరికాలో సౌహార్ద పర్యటన ముగించుకొని బరోపా మార్గాన కాబూల్ వెళ్ళుతున్నారు.

దాద్ రాకుమారుడు ఆదివారము నాడు న్యూయార్కునుంచి విమానములో బయలుదేరారు అమెరికాలో ఆయన అధికార పర్యటన గతమంగళవారంతో పూర్తిఅయింది. అయితే ఆయన న్యూయార్కులో కొన్నాళ్ళు అనధికార పూర్వకంగా ఉన్నారు.

రేడియో

హైద్రాబాద్

మంగళవారం, జులై 22

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సుందరం పల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్ 7-45 సుగమ్ సంగీత్ (భ) 8-00 అం- వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్తానీ సంగీత పాఠము 8-45 ఖ్వాజా మహమూద్ బేగ్: ఘజల్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వి. వి. పాటన్‌కర్: హిందూస్తానీ గాత్రసంగీతము 1-00 మహిళాసమాజం 1-30 వార్య గోష్ఠి 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ.భ) 2-10 ఉ- వా, 2-20 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 ప్రసంగము (హిందీ) 7-40 విరామసంగీతము (భ), 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 భక్తిసంగీత్: టి.టి. సీత, కమలా రాఘవన్ (ఎ.భ) 8-00' సంగీత గోష్ఠి 'నిర్వహణ: వి.వి.పాటన్‌కర్ 9,00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 'నాగార్జున సాగర్' రూపకము (హిందీ) 10-00 వి.వి పాటన్‌కర్, హిందూస్తానీ గాత్ర సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని: 7-00 తె- వా, 7-15 సుందరంపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళాసమాజం 1-30 విరామ సంగీతము 1-40 హిం- వా, 1-50 తె-వా, 2-00 వీణ: నిలయ విద్యాసుడు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 వీణ. నిలయ విద్యాసుడు 3-00 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 శ్రీరామ శాస్త్రి: వీణ (ఎ.భ) 8,50 కె.ఎస్.ఆర్. బాలకృష్ణశాస్త్రి 8,30 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం. వా, 9-15 సాహిత్యనందిని కథానిక 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము 10-00 సుందరంపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్‌లోని అమెరికన్ గ్రంథాలయం ముందు ప్రదర్శనలు

హైద్రాబాద్, జులై 19

మోజజ్జంజాహి మార్కెట్ ప్రాంతంలోగల అమెరికా సమాచారశాఖ గ్రంథాలయం ముందు నేటి సాయంత్రం వెయ్యిమంది నిరసనప్రదర్శనలు జరిపారు.

నగరశాంతిసంఘం ఆధ్వర్యాన జరిగిన యీప్రదర్శనలలోమధ్యప్రాచ్యం నుండి విదేశీ సేనల్ని ఉపసంహరించాలని నినాదాలు కావించబడ్డాయి.

రక్షణ చర్యగా అమెరికా సమాచార శాఖ గ్రంథాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

6 వ సంయుక్త వారము

ప్రతిభావారి

దొంగలున్నారు జాగ్రత్త!

జి.వరలక్ష్మి. గిరిజ. జగ్గయ్య. రాజనాల. గుమ్మడి. సి.యస్.ఆర్. హేమలత. శివరావు.

కమల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

(CIMA) పూర్ణా విడుదల.

6 వ సంయుక్త వారము

దీపక్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

7 వ మహత్తర వారము.

సిప్పి ఫిలిమ్స్

12,o' CLOCK

(REVISED) (12 గంటలు)

తారాగణం: గురుదత్, వహీదా రెహమాన్, శశికళ, రహమాన్, టమ్ టమ్, హెలెన్, జానీవాకర్.

అశోక్- హైద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారము

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్ ఖోస్లా నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్. (గెస్టారిస్టు)

ప్రభాత్ - హైద్రాబాద్.

అజంతా- సికింద్రాబాద్.

(Trupix)

8 వ సంయుక్త వారము

వినోద ప్రొడక్షన్స్ వారి

* మహాదేవి *

తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. సి. రామచందన్.

రీగల్ సెలెక్ట్

హైద్రాబాద్. బొల్లారమ్.

మరియు రాధాకృష్ణ- మహబూబ్‌నగర్.

Cima పూర్ణా రిలీజ్.

25 వ తేదీ శుక్రవారం గొప్ప విడుదల.

స్త్రీ పురుషులను ఉత్తములుగా చేయునదేది?

ఉన్నతకుటుంబంలో జన్మించడమా లేక సరైన పెంపకమా?

రూప్‌కళాపిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితా పావర్, కృష్ణకాంత్, మహమూద్, షీలావాజ్, రాధాకృష్ణ.

సంగీతం: దర్శకత్వం: నిర్మాత:

దత్తారామ్. ఎస్. బెనర్జి. మహిపతిరాయ్ షా.

ఒకేసారి విడుదల.

ప్యాలెస్ - హైద్రాబాద్. & అజంతా - సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది, సోమవారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 మంగళ బుధ, గురు వారాల్లో ప్యాలెస్‌లో మాత్రం 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

శుక్ర, శని, ఆది సోమ వారాల్లో 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ (మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల)

(Trupix)



నేటిధర్మవ్యాపారులు

గుజ్జా బుచ్చయ్యగారి.
చెంకలేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, జూలై 19

120-శేర్లు. వల్లా ఒక్కంటికి		
దొడ్డుబియ్యం	54-0-0	57-8-0
నెంబర్లు కొ॥	58-0-0	63-0-0
సాంబర్లు కొ॥	67-0-0	70-0-0
జూకలు	34-0-0	41-0-0
వరంగల్ సాగు॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి		61-8-0
కందులు చిన్నవి	54-0-0	56-0-0
మినుములు	55-8-0	58-2-0
పెసగలు	48-0-0	49-0-0
తెల్లం	44-0-0	46-0-0
పెసర్లు కొత్తవి	70-0-0	72-0-0
తెల్లజొన్నలు	40-0-0	42-0-0
పచ్చజొన్నలు		40-0-0
మిరపకాయలు	160-0-0	210-0-0
పసుపు		61-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0	21-8-0
చింతపండు కొ॥	45-0-0	58-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
శోధన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	70-0-0	76-0-0
పెసరపప్పు	61-0-0	63-0-0
పెసరపప్పు	80-0-0	95-0-0
మినుపపప్పు	74-0-0	76-0-0
లంకపిండి	61-0-0	63-0-0

12 శేర్ల మణుగు		
అల్లం	6-0-0	6-8-0
యెల్లిగడ్డ	7-0-0	10-0-0
పల్కు నూనె		13-14-0
అలుగడ్డలు		6-0-0

ఈప్రకారము యీరోజు అయిన రరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

రేడియో న్యూస్‌రీల్

మెల్విరి డిమెలో

అప్పుడే చీకటి పడుతోంది. పాలం విమానాశ్రయంలో విద్యుద్దీపాలు చీకటిని చీల్చుతూ, కాంతిని ప్రసారం చేస్తున్నాయి. ఎముకలుకొరికే చలిలో పత్రికా విలేఖరులు ఒకమూల నిలబడ్డారు. వారికి కొంచెం దూరంగా ఒక టేప్ రికార్డరుతో ఒక యువకుడు నిలబడి ఉన్నాడు. తన పరికరం సరిగా పనిచేస్తోందో లేదో సరిచూసుకుంటున్నాడు. కొన్ని నిముషాల తరువాత ఒక విమానం నేలమీద వాలింది. తన విశ్రాంతి పర్యటన ముగించుకొని భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కులూలోయనుండి తిరిగి వచ్చారు. ప్రధాని అలసిపోయి ఉన్నారు. ఆయన విమానంలోంచి క్రిందకుదిగగానే పత్రికా విలేఖరులు ఆయన చుట్టుముట్టి ప్రశ్న తరువాత ప్రశ్నగా ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. కాశ్మీరు, ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థ, నూయెజ్, హంగెరీ- ఒకటేమిటి ఎన్నో విషయాలను గురించిన ప్రశ్నలు. రేపు పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేస్తానని ప్రధాని వాగ్దానం. అయితే యీవాళ ఏమీ వ్యాఖ్యలు లేవు. ప్రకటనలు లేవు ప్రధాని గృహోన్ముఖులయ్యారు. పత్రికా విలేఖరులుకూడా ఎవరి మట్టుకు వారు తిరిగిపోయారు.

రేడియో వ్యాఖ్యాత బ్రాడ్‌కాస్టింగు భవనానికివస్తాడు. విమానాశ్రయంలో తాను రికార్డుచేసిన వార్తలను దేశమంతటా ప్రసారం చేస్తాడు. సరిగా అక్కడ ఏం జరిగిందో వాతావరణం ఎలావుందో ప్రజలకు తెలిసేటట్లు చూడడమే రేడియో వ్యాఖ్యాత పని.

విదేశ వార్తలు

రేడియో వార్తా ప్రసారిక పాలం విమానాశ్రయం విశేషాలతోటే ఆగిపోదు. ప్రపంచంలోని అన్ని దేశాల ప్రముఖ సంఘటనల వార్తలనూ మూటకట్టుకుని వస్తుంది. ఆ మధ్య శ్రీ నెహ్రూ ఐరోపా పర్యటనకుపోయి తిరిగివస్తున్నప్పుడు ఒకనాడు సరిగా రాత్రి 7-30 గంటలయింది. భారత ప్రధాని శ్రీ నెహ్రూ రాకను తెలియజేస్తూ 11 వేల మైళ్ళ దూరానవున్న వాషింగ్టనునుంచి ప్రత్యేక విలేఖరి వార్తలుపంపే టైము అయింది. టేపు రికార్డరును సిద్ధంచేశారు. ఇంతలోనే లండన్ ఎక్స్ప్రెంజినుంచి న్యూఢిల్లీకి వార్త,'ఇంకాఎస్. బి,సి. అందలేదని'.

కొన్నిక్షణాల్లో ఎస్-బి-సి ఎన్నో సన్నరు గొంతుక వినిపించింది. "పదిసెకన్లలో ప్రత్యేక వార్తా ప్రసారం వస్తోందనీ సిద్ధంగా ఉండుమనీ హెచ్చరిక."

అదుగో, అప్పుడే అక్కడినుంచి ప్రసారం ప్రారంభమవుతోంది. టైము చూసుకుంటూటేపురికార్డరును త్రిప్పుతున్నారు. ఇది వింటూనే రేడియో వార్తా ప్రసారిక నిర్మాత ఏఏ అంశాలను పంపాలి, వేటిని తీసివేయాలి అని ఆలోచిస్తున్నాడు. అంతేకాదు, తన వ్యాఖ్యానంకూడా సిద్ధం చేసుకుంటున్నాడు. అంతే పూర్తియింది. మరికొన్ని క్షణాల్లో రేడియో ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలకూ ఆ విశేషాలు ప్రసారితమవుతాయి.

శతఘ్ని వందనం చప్పుడు, జాతీయ గీతాల ఆలాపన, లాగార్డియా విమానాశ్రయంలో స్వాగతోపన్యాసాలూ, ఐసెన్‌హోవర్ స్వాగత ప్రసంగం, శ్రీ నెహ్రూ ఇందిరాగాంధీలు వైట్ హౌస్‌కు చేరుకోవడం- ఇవన్నీకూడా భారత ప్రజలకు వారే చూస్తున్నట్లుగా అభివర్ణించబడతాయి.

రాత్రి 8-30గంటలకు 30 సెకన్ల ముందువరకూయీరేడియో ప్రసారికతయారు అవుతూనే ఉంటుందన్న విషయం బహుశా శ్రోతలకు తెలియకపోవచ్చు. ఒక స్టూడియోలో మొదటి భాగం ప్రసారమవుతూవుంటే, రెండో స్టుడియోలో రెండవభాగం యింకా సిద్ధమవుతూ ఉంటుంది. అందుకే యీవార్తా ప్రసారిక అంత సజీవంగా ఉంటుంది. అన్నీ తాజావార్తలే.

అయితే యిందులోకూడా కొన్ని యిబ్బందులు లేకపోలేదు. టేపు రికార్డరులోని ఒకటేపు చిరిగిపోవచ్చు. ఒక ప్రముఖుని ప్రసంగంలో ఒకే వాక్యం పదినార్లు [illegible] ఇవన్నీకూడా యీ వార్తా ప్రసారిక అందాన్ని చెడగొడతాయి. పైగా యీ ప్రసారికనుముందుగానేతయారుచేసుకుని ఉంచుకోలేము. ఈ ప్రసారికలో ఏవీ వార్తలు వస్తాయో ముందుగా చెప్పడం కష్టం. విదేశాలలోవున్న ప్రత్యేక విలేఖరులు కూడా మనుష్యులే. హైడ్‌పార్కు ప్రాంతంలో జనసమ్మర్దం ఎక్కువయితే, రేడియో ప్రసారం సకాలానికిఅందకపోవచ్చు. మలయాలో వాతావరణం సానుకూలంగా లేకపోతే, ప్రత్యేక విలేఖరి నుందరవర్ణన సరిగా ప్రసారం కాకపోవచ్చు. ఇలాంటివి యింకా ఎన్నో అవాంతరాలను రేడియో వార్తా ప్రసారికానిర్మాత ఎదుర్కొనవలసివస్తుంది. వాటినిగురించిఆలోచించటానికికూడా టైము ఉండదు. అన్ని నిర్ణయాలూ క్షణమాత్రకాలంలో జరిగిపోవలసిందే.

వ్యవధి తక్కువ

ఎంతో ఉత్తమ శిక్షణ పొందిన నిబ్బంది వ్యవధి చాలక సతమతపడవలసి వస్తుంది. ఉదాహరణకు: గతసంవత్సరంలో భారతరాజధానిలో కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం జరిగినప్పుడు, ఆ సమావేశ ప్రారంభోత్సవ ప్రత్యక్ష సమీక్షనూ, ప్రత్యేక వార్తా ప్రసారికలనూ, తమ తమ దేశాలకు పంపవలసిందని అయిదు కామన్‌వెల్తు దేశాలు కోరాయి. ప్రతి దేశముకూడా తమ ప్రతినిధి ప్రసంగాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించాయి. అంటే అయిదు ప్రత్యేక వార్తా ప్రసారికలను తయారు చేయాలన్నమాట. ఈవార్తా ప్రసారికలన్నీ నిర్ణీత కాలాలలో మధ్యాహ్నం 3, రాత్రి 8 గంటలకు మధ్య ప్రసారం చేయబడాలి. ఇలాగే అయిదుగంటల స్వల్పకాలంలో అయిదు కామన్‌వెల్తు దేశాలకూ అయిదు ప్రత్యేక ప్రసారికలను ప్రసారం చేసి మనదేశానికి కూడా నిర్ణీత కాలానికి రాత్రి 8-30 గంటలకు మామూలుగా రేడియో వార్తా ప్రసారికలను ప్రసారం చేయడము జరిగింది.

రేడియో వార్తా ప్రసారికా నిర్మాత ఒకమూల కాలాన్నిజయిస్తూ, మరొకమూల తన పనిలో సాంకేతికంగా పరిపూర్ణతను సాధించడానికి కృషి చేయవలసి ఉంది. సాంకేతికంగా టేపు రికార్డరు సరిగా లేకపోయినా, ఒకే మాట రెండుసార్లు ప్రసారమయినా, సరిగా వార్త ప్రసారం కాకపోయినా- ఆవార్తా ప్రసారిక సరిగాలేనట్లేలెక్క. ఇలాంటివి ఏర్పడకుండా ఎప్పుడూ అప్రమత్తుడుగా ఉంటూ యీ ప్రసారికను అతిజాగ్రత్తగా తయారు చేయాలి.

రేడియో వార్తా ప్రసారికను సమర్పించడంలో వ్యాఖ్యానానికి చాలా ప్రాముఖ్యం ఉంది. భాష సరళంగా ఉండాలి. ఎంతోపటిష్ఠంగాఉండాలి. వినడానికి సొంపుగా ఉండాలి. శైలి అత్యుత్తమ స్థాయికి చెందివుండాలి. వ్యాఖ్యాన రచయిత పదాలను తూచి తూచి వాడాలి. [illegible] వ్యాఖ్యానంలోని ప్రతివాక్యానికి ఒకనిర్దిష్టమైన లక్ష్యం ఉండాలి. వ్యాఖ్యానం చురుకుగా సాగాలి. భావం సులభ గ్రాహ్యమవ్వాలి. అప్పుడే అవ్యాఖ్యానం అసక్తిజనకంగా ఉంటుంది

"మంత్ర శక్తులుగల రత్నకంబళి"

రేడియో వార్తా ప్రసారం మంత్రశక్తులుగల రత్నకంబళి వంటిది. కొన్ని క్షణాల కాలంలో శ్రోతలను యీ దేశంనుంచి ఆ దేశానికి, ఆ దేశంనుంచి స్వదేశానికి తీసుకుపోయి అక్కడి విశేషాలను వినిపిస్తుంది.

హిమాలయ పర్వతాలలో టెన్సింగు ఎవరెస్టు శిఖరాధిరోహణం, మెల్‌బోర్న్‌లో హాకీ పైనలు పోటీ తుదిఘట్టం, ఐక్యరాజ్య సమితిలో కాశ్మీరును గురించిన శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం-ఇవన్నీ క్షణమాత్రకాలంలో శ్రోతలకు కళ్ళకు కట్టినట్లు వినిపిస్తాయి. వీటినన్నింటినీ సకాలంలో శ్రోతలకు అందివ్వగలగడం నిజంగా బ్రహ్మవిద్యే. ఏ మరుపాటు లేకుండా క్షణాల్లో ఈ ప్రసారికా కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది.

ఒక ప్రముఖవ్యక్తి ప్రసంగంచేస్తూ ఉంటాడు. ప్రసంగంచేస్తూ ఆయన అనేకసార్లు దగ్గవచ్చు. ఆ దగ్గును అప్పుడే వార్తా ప్రసారికలోంచి తీసివెయ్యాలి

మరొక ప్రముఖుడు రెండుగంటల పాటు ఉపన్యసిస్తూ పంచశీలను గురించి అయిదారుసార్లుప్రస్తావిస్తారు వాటినన్నింటిని ఒకచోట చేర్చి శ్రోతలకు వినిపించాలి.

రేడియో ప్రత్యక్ష సమీక్ష రేడియో వార్తా ప్రసారికకు సవతి సోదరి వంటిది రేడియో ప్రత్యక్ష సమీక్షలో యీ చిక్కులు రావు.

రేడియో వార్తాప్రసారిక శైశవావస్థను దాటింది. ఇప్పుడు యిది వారానికి మూడుసార్లు ప్రసారం చేయబడుతోంది నేటి చరిత్ర గమనాన్ని ఎప్పటికప్పుడు శ్రోతలకు తెలియచేస్తోంది. అయితే, అన్ని ప్రపంచ దేశాల రాజధానుల వార్తావిశేషాలనూ ప్రతిరోజూ శ్రోతలకు వినిపించాలని ఈ రేడియో వార్తా ప్రసారికా శాఖ లక్ష్యం. ఆస్వప్నం కూడా త్వరలోనే వాస్తవికరూపాన్ని దాల్చగలదనడం అతిశయోక్తి కాదు.

రమణీయ దృశ్యాలు, రంజకమైన జీవితం

బీహారులో పొంగి పరవళ్ళు తొక్కుతున్న కోసీపై సూర్యాస్తమయ దృశ్యం. వరదలు చూడడానికి అద్భుతావహంగా ఉన్నా, యితర విధాల అవి వీభత్సమైన వనడానికి సందేహం లేదు ఉత్తరప్రదేశ్, బీహార్ పశ్చిమ బెంగాలు అస్సాం మొదలైన రాష్ట్రాలలోని నదులు వర్షాకాలంలో పొంగి గట్లు తెంచుకొని పరిసర ప్రాంతాలను ధ్వంసం చేస్తూ ఉంటాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలో వచ్చిన వరదలవల్ల ఒక్క 1955 లోనే 107 కోట్ల రూపాయల నష్టం సంభవించింది.

గోలకొండ గ్రంథాలయం

ప్రొద్దుతిరుగుడు పూలు

రచయిత:- శ్రీ కొనకళ్ళ వెంకటరత్నం, బి. ఎ. ప్రచురణ: భారతీయ చారిత్రక పరిశోధన సమితి, విజయవాడ (88పేజీలు-వెల ఒకరూపాయి.)

సుప్రసిద్ధకవి, కథకులు శ్రీ కొనకళ్ళ వెంకటరత్నంగారి రచనలు ఆంధ్ర దేశంలో యిదివరకే ప్రజాభిమానాన్ని చూరగొన్నాయి. "మొక్కజొన్నతోటలో" 'బంగారు మామ' యిత్యాది గీతాలు ఆంధ్రప్రజలకు, పరిచితములే. జానపద జీవిత చిత్రణనుంచి జాతీయ రచనల వరకు వీరికలంలో సాహిత్యశక్తి. ఉన్నత శిల్పం, మధురశైలి గోచరిస్తాయి. 'ప్రొద్దు తిరుగుడుపూలు' శ్రీ కొనకళ్ళవారియిటీవలి ప్రచురణ. ఈపుస్తకము గేయకృత్యాత్మకము తిరిగివచ్చే భారత సిపాయి' 'ఇదేనా మాదేశం' 'అవధారు' 'ప్రొద్దుపొడుపు' ఉత్తేజకరమైగేయములు'నాదేశం' 'నివాళి' లో కవిశైలి భావాలు హృదయాన్ని కలచివేస్తవి. 'శిలాప్రతిమ'లో శ్రీ కొనకళ్ళవారి ప్రతిభ అత్యున్నత శిఖరాలకు చేరుకున్నది. 'ముందడుగు' 'చెదవురుగులు' స్వాతంత్ర్య విప్లవపాండ్యశంఖారావము కావిస్తవి, ఆఖరున. 'స్త్రీ'శీలము స్త్రీలో నున్నగాఢ సుషుప్తిని వ్యక్తపరుస్తూ ప్రబోధించే ప్రభాతగీతి- ఈ కావ్యమునకు ప్రతి గ్రహీత కవిపాదుపా 'శ్రీ కొమ్మురావూరి సత్యనారాయణ గుప్తగారు.

స్వీకారం

ఉద్యోగావకాశాలు

ఇంజనీర్, ఆర్కిటెక్టు, టైర్‌మన్, రేడియో టెక్నీషియన్, ఓవర్సీర్, మెకానిస్టు, కెమికల్ టెక్నాలజిస్టు, వెల్డర్, ట్రాక్టరు ఆపరేటర్, అకౌంటెంట్, సర్వేయర్ మున్నగు అనేక ఉద్యోగాలను సంపాదించడానికి ఏమి చెయ్యాలో వివరించే 34 కరపత్రాలు మా కార్యాలయం చేరినవి. అందు ఒక్కొక్క దాని వెల 6 నయాపైసలు భారతప్రభుత్వ ప్రచురణల్ని అమ్మడానికి అధికారంగల పుస్తక విక్రేతలవద్ద అవి లభిస్తాయి.

ఒక్కో కరపత్రంలో ఒక్కో ఉద్యోగం లోనివనివారలు,వ్యక్తిగతంగా కావలసినలక్షణాలు, శిక్షణ అవసరాలు, సౌకర్యాలు, ఉద్యోగావకాశాలు, వృత్తిలో ప్రవేశించే మార్గాలు, పైకి వచ్చే అవకాశాలు, వేతనాలు,ఇతర వివరాలను ఎవరినుండి పొంద వచ్చును? అనే అంశాలపై వివరాలు ఉన్నాయి. ఇవి పాఠశాలలు, కళాశాలలు విడచి ఉద్యోగాన్వేషణ జరిపేవారికి మిక్కిలి ఉపయోగకరమైనవి. వీటిని కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి డైరెక్టర్ జారీ చేశారు.

కేంద్ర ట్రాక్టరు వ్యవస్థ వర్క్సు కమిటీ

న్యూఢిల్లీ, జులై 19

న్యూఫూసాలోని కేంద్ర ట్రాక్టరు వ్యవస్థజేస్ వర్క్షాపులలో 1947వ సంవత్సరపు పారిశ్రామిక వివాదాల చట్టం 3 వ సెక్షను క్రింద వర్క్సు కమిటీ ఏర్పాటుచేయబడింది. కార్మికుల ప్రతినిధులు 3 గ్గురు, కేంద్ర ట్రాక్టరు వ్యవస్థ అధ్యక్షుని ప్రతినిధులు 3 గ్గురు వర్క్సు కమిటీకి ఎన్నుకోబడ్డారు.

కార్మికులకు యజమానులకు మధ్య సామరస్యాన్ని నెలకొల్పడం, ఉభయులకు సంబంధించిన విషయాలను చర్చించడం వర్క్సు కమిటీ విధులు

విభేదాల్ని విస్మరించి సంస్థను పటిష్ఠం చేయాలి

కాంగ్రెసువాదులకు శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి

వరంగల్, జులై 19

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఆగమనాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెసుకార్యవర్గ సమావేశం శ్రీ యస్. యతిరాజరావు అధ్యక్షతన మొన్న హన్మకొండలోని శ్రీ రాజ రాజ నరేంద్ర ఆంధ్రభాషానిలయంలో జరుపబడింది.

ఇందు శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ గత కాంగ్రెసు మండల జిల్లా ఎన్నికల సందర్భంగా ఏర్పడినతగాదాలను మరచి, కాంగ్రెసు సంస్థను పటిష్ఠము చేయాలని కోరుతూ కాంగ్రెసు, ప్రభుత్వం ఇంతవరకూ చేస్తూన్న ప్రజోపయోగమైన కార్యక్రమాలను వివరించారు. అంతేకాకుండా మండల, జిల్లా సంఘాలు కాంగ్రెస్ సాహిత్యాన్ని వాడవాడలా, పల్లెపల్లెకూ వ్యాపింపజేయాలి అందుకు ఒకఆర్థిక సంఘాన్ని, ఒక లయోజన్ సంఘాన్ని కూడా చేయాలని సలహానిచ్చారు.

పట్టణ కాంగ్రెసు సంఘం

వరంగల్లు పట్టణ కాంగ్రెసుసమితి [illegible] చేయుటం అ నే విషయము ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులకి తలనొప్పిగా పరిణమించినటుల తెలుస్తున్నది.

గత కొన్ని మాసాలక్రిందు కాంగ్రెస్ సంస్థ సంస్కరించిన నియమావళి ప్రకారం మండల కాంగ్రెసు ఎన్నికలు జరిగిన సందర్భంలో స్థానికంగా గల రెండు వర్గాలలో ఒక వర్గంవారు మరొక వర్గంవారికి ఎన్నికలలో పాల్గొనే అవకాశాల్ని కలిగించకపోవటంవల్ల ఎన్నికలను నిలుపుచేయవలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసువార్ని కోరటం జరిగింది. ప్రదేశ్ కాంగ్రెసువారు అప్పట్లో ఈ విషయాన్ని పరిశీలించుటకు గాను శ్రీ పిడతల రంగారెడ్డిగార్ని నియమించిన విషయము పాఠకులకు విదితమే. అనివార్యకారణాలవల్ల వారి పరిశీలన పూర్తికాకమునుపే రంగారెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికకావటం ఆ పైతెలంగాణా పర్యటనను వరంగల్లునుండేప్రారంభించటం, పరిస్థితులు అనుకూలంగా లేకపోవటం వల్ల ఆ సమస్య వారికి తలనొప్పిగా పరిణమించి శ్రీ రంగారెడ్డి పట్టణ కాంగ్రెసు సమితి నియామకాన్ని తాము హైదరాబాద్‌నుండే ఏర్పాటు చేస్తామని చెప్పినటుల తెలుస్తున్నది.

అంబర్ చరఖాశాఖలు

"మండల కాంగ్రెసు సంఘాలు అంబర్ చర్ఖాశాఖల్ని ఏర్పాటు చేయుటద్వారా ప్రజలలోచొచ్చుకొనిపోయే అవకాశాలున్నవి. వీటివల్ల ప్రజలలో గలనిరుద్యోగ సమస్య పరిష్కరింపబడే అవకాశము ఉంది ప్రతిమండల కాంగ్రెస్ సంఘం ఇందుకు పూనుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న శివనగర్ మండల కాంగ్రెసు పక్షాన ఏర్పాటు చేయబడిన అంబర్ చర్ఖా శాఖకు ప్రారంభోత్సవం కావిస్తూ విజ్ఞప్తి చేశారు.

స్థానిక సర్వోదయ సంఘంద్వారా ఇది నడుపబడుతుంది. ఈ సమావేశానికి శ్రీ బి. రంగనాయకులు అధ్యక్షతవహించారు. దాదాపు 50 చర్ఖాలతో ఈ శాఖ నడుపబడుతున్నది.

కళాకారులసమావేశం

"శాస్త్రీయ సాంప్రదాయానుగుణమైన సంగీత, నాట్య, నాటక, హరికథలకు పోత్సాహమివ్వటం కళారంగంలో కృషిచేసిన వయోవృద్ధులకు గౌరవ భృతులనివ్వటం పైశాస్త్రీయ కళలకు సంబంధించిన అముద్రిత గ్రంథాల సేకరించి ప్రచురించటం లక్ష్యముగా ఆంధ్రనాట్య, నాటక, సంగీత అకాడమీ ఏర్పడిందని" రాష్ట్రంలో అకాడమీ తరఫున కళాకారుల సమాచారాన్ని సేకరింప నియుక్తులయిన శ్రీ ఎం. ఎస్. రామాచారినిన్నస్థానిక కళాకారుల కళాభిమానులసమావేశంలోసభ్యులకు వివరవరచారు.

ఈ సమావేశాన్ని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రాంగణంలో భారతీయ నాట్య కళాసమితి ఏర్పాటు చేసింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చెరుకు శాంతయ్య అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరి కృష్ణా, నల్లగొండ, మహబూబ్‌నగరం, వరంగల్ ఖమ్మం, జిల్లాలలో కళాకారుల, కళా సంస్థల వివరాలు సేకరించటానికితనను అకాడమీ నియమించిందని ఆయన అన్నారు.

వరంగల్లులో వివిధ కళా సంస్థలు, నాటక సంస్థలు తమతమ ప్రతినిధులతో ఒక సంఘముగా ఏర్పడి కృషిచేయాలనీ, ఆ కృషి సఫలం కావటానికి కావలసిన సమస్త సహకారంఅకాడమీ ఇవ్వగలదన్నారు.

శ్రీ పాములపర్తి సదాశివరావు ప్రసంగిస్తూ అకాడమీలోతెలంగాణా వారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వబడలేదని, ఓరుగల్లు నగరంలో ఒక థియేటర్ నిర్మించడానికి రూ 10 వేలు చేసేము సేకరిస్తే ప్రభుత్వంనుండి 15 వేలుసమాకరిస్తామని లోగడ శ్రీయల్. యన్. గుప్త బహిరంగసభలో వాగ్దానం చేసినారనీ దానిని అకాడమీ నెరవేర్చాలన్నారు.

శ్రీయుతులు చెరుకు శాంతయ్య జె. లక్ష్మీనారాయణ, ముదుంబ రామానుజాచారి, ఇమ్మడి శెట్టివైకుంఠం, కృష్ణయ్యర్, డా॥ బి. వెంకటరావు, సదాశివరావు, మాడభూషి వెంకట నర్సింహా చార్యులు, కృష్ణమూర్తి, రామచంద్రరావు, రామనాథంప్రభృతులతోకమెటీ వేయబడింది.

— —

శిఖరాగ్ర సమావేశంపట్ల కృష్చేవ్ అభిప్రాయము

పాశ్చాత్య దేశాలు ఒప్పుకోవలసి వస్తుందని వివరణ

మాస్కో, జులై 19

ఎప్పుడో ఒకప్పుడు శిఖరాగ్రసమావేశం జరిగి తీరుతుంది, సామ్యవాద దేశాలకూ పెట్టుబడిదారీ దేశాలకూ మధ్య సంబంధాలలో గల ఉద్రిక్తత తగ్గుతుంది. శాంతియుత సహజీవన సూత్రం జయిస్తుంది అన్నారు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమకార్యదర్శి, సోవియట్ ప్రధానమంత్రి ఐనికితాకృష్చేవ్ ఇక్కడ క్రీడా భవనములో జరిగిన సోవియట్ - చెకోస్లొవాక్ మైత్రీ [illegible] ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

చెకోస్లొవాక్ రిపబ్లిక్ అధ్యక్షుడూ, చెకోస్లొవాక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రీ కమిటీ ప్రథమ కార్యదర్శి అయిన అంటొనిన్ నోవోట్నీ కూడా యీ సభలో ప్రసంగించారు.

శిఖరాగ్ర సమావేశానికి పెట్టుబడిదారీ దేశాల ప్రభుత్వాలు ఒప్పుకోవలసి వస్తుందని సోవియట్ ప్రభుత్వం విశ్వసిస్తూందంటే అందుకు కారణము "బలాధిక్యత స్థానాల" విధానం వైఫల్యమే నని కృష్చేవ్ నొక్కి చెప్పారు.

అయితే, ప్రజాతంత్ర ప్రజాస్వామిక దేశాలలోని పరిస్థితి పరిశీలించడం వంటి సమస్యలను చర్చకుప్రతిపాదించినట్లయితే "అసలు సమావేశం జరగకపోవడమే నయం". ఈ హంగరీ ముగురించి మా అభిప్రాయం అందరికీ తెలిసినదే, అది మారదు కూడాను, అన్నారాయన.

కంట్రోలు సమస్యను గురించి చెబుతూ, మొట్టమొదట కంట్రోలును నెలకొల్పి, తరువాత దేశాలమధ్య విశ్వాసానికై కృషిచేయాలనే అర్థము లేని కోరికలను ఆయన బట్టబయలు చేశారు. సోవియట్ దేశం కంట్రోలు తనికీలు విశ్వాసంతో బాటు నెలకొల్పబడాలనివాంఛిస్తూంది,అన్నారాయన.

సోవియట్ దేశం వదిలినప్పుట్నిక్‌ల బరువు అంతర్జాతీయ వ్యవహారాలలో సోవియట్ దేశానికి గల పలుకుబడికి చిహ్నమని కృష్చేవ్ అన్నారు. ఇది ప్రారంభం మాత్రమే. ఆకాశములోకి వదిలిపెట్టబడిన బ్రహ్మాండమైనస్పుట్నిక్ సోవియట్ శాస్త్ర విజ్ఞానం ఇంజినీరింగ్‌లు మరింత ఘనవిజయాలు సాధించేందుకు ఒక మార్గాన్వేషి మాత్రమే.

సామ్యవాదాన్ని అణుఉదజని బాంబుల సాయంతో స్థాపించ నవసరము లేదు. మట్టిలో వేయబడిన మంచి విత్తనం లాగ సామ్యవాదం పుష్పించి మానవ హృదయాలను ఆనందమయం చేస్తుంది.

అంతర్ రాజ్య ఆర్థిక సంబంధాల గురించి చెబుతూ సోవియట్ ప్రధాన మంత్రి. సోవియట్ దేశముమున్ముందు కూడా బడుగుదేశాలకు నిస్వార్థ సహాయం అందజేస్తుందని చెప్పేరు ఆర్థిక ఒడంబడికను మార్చాలనే సోవియట్ దేశ ప్రతిపాదనకు వక్రభాష్యం చెప్పడానికి యుగోస్లావ్ నాయకుల ప్రయత్నాల గూర్చి చెబుతూ కృష్చేవ్, యీ ప్రతిపాదన పరస్పర లాభంఅనే సూత్రంపైఆధారపడివున్నదనిచెప్పేరు. వాణిజ్యాన్ని ఎక్కువ చెయ్యాలని, ముఖ్యంగా అప్పు ఎక్కువ చెయ్యాలని సోవిట్ దేశం అమెరికన్ ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూందంటే అది దానం చేయుమని ప్రాధేయపడడము లేదు; సమాన హోదాలో జరుగాలనే కోరుతూంది. ఎలాంటిపరిస్థితులలోనైనా సరే సోవియట్ దేశంస్వతంత్రంగావుంటుంది

సామ్యవాద దేశాల మధ్య మైత్రీ సహకారాల ప్రభావం గురించి చెబుతూ కృష్చేవ్, సోవియట్ దేశ ప్రజలూ, తదితర సామ్యవాద దేశాల ప్రజలూ, చెకోస్లొవాక్ ప్రజల విజయాలనూ, చెకోస్లొవాకియాశాంతి పరిరక్షణకు చేసిన మహత్తర సేవనూ అమూల్యమయినవిగా పరిగణిస్తున్నారని చెప్పారు. సోవియట్ - చెకోస్లొవాక్ ప్రజల మధ్య గల సోదర సంబంధాలు సామ్యవాద సంబంధాలకు ఒక దృష్టాంతంగానూ, వాటి మైత్రిని భగ్నం చేయగల శక్తి ఏదీ యీలోకములో లేదనే విషయానికి నిదర్శనంగానూ వుపకరించ గలవు అన్నారు కృష్చేవ్.

మెదడు వాపు జబ్బుకు ఒక బాలిక మృతి

తాడేపల్లిగూడెం, జులై 20

మెదడువాపు జబ్బువలన యిక్కడ ఒక ఆరేండ్ల బాలిక చనిపోయింది. ఆ బాలిక రాత్రి సినీమా చూసి వచ్చిందనీ, ఆమరునాడు ఉదయమే పెద్ద జ్వరం వచ్చి తలవాచి అదేరోజున చనిపోయిందనీ చెప్పబడుతున్నది.

జిల్లాబోర్డు హైయర్ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలోని స్థలాన్ని ఒక పాపుకై కొండలరావు అనే వ్యక్తికి యివ్వడంవల్ల చాల మంది విమర్శిస్తున్నారు. శ్రీ యస్. కె. వి. కృష్ణారావు తారం, ఎం.ఎల్.ఏ. దీనికి బాధ్యుడని భావించబడుతున్నది.

బియ్యం ధర పెరుగుదల

నల్లగొండ, గరికపర్రాల, ఉప్పుడు బియ్యం ధరలు రు. 37.50 మరియు 38.75 కు పెరిగినవి. ప్రయివేట్ వ్యాపారులు జులై 18 వ తేదీన 31 వేగన్లు బియ్యాన్ని బెంగుళూరు, కొచ్చిన్, కోజికోడ్, త్రివేంద్రలకు ఎగుమతి చేశారు. గత వారంలో కేరళకు 12 వేగన్లు ఎగుమతి చేయబడినవి. ఈవారం అత్తిలి, నిడదవోలు, చేబ్రోలు మున్నగు సమీప రైల్వే స్టేషన్లనుండికూడ వేగన్లుయివ్వబడినవి.

ధాన్యం అధికోత్పత్తి

ఇక్కడికి సమీపంలోనున్న కొండ్రుప్రోలులో ఎకరానికి 89బస్తాలధాన్యం కూడ పండించబడిన విషయం జులై 17 వ తేదీన తెలిసింది. ఆరోజున డివిన్యూ డివిజనల్ ఆఫీసర్, శ్రీ డబ్ల్యు. జె. నికొడెమస్ 1956-57 లో ఎకరానికి 6472 పౌనుల ధాన్యం పండించిన శ్రీ తల్లాప్రగడ జగన్మోహనరావుకు బహుమతుల్ని అందజేశారు. ఎకరానికి 65 టన్నుల చెరకును, ఎకరానికి 4551 పౌనుల ధాన్యాన్ని పండించిన శ్రీ పెనుమర్తి రామమూర్తి (అలంపురం), శ్రీ నంద్యాల సుబ్బరాజు (గణపవరం), కె. వి. రాయపరాజు (నిడమర్రు), వై.ఎస్.ఎన్. మూర్తి, ఎం.వి. రామారావు (ఉంగుటూరు)లకు కూడ వ్యవసాయ పరికరాల రూపంలో బహుమతు లివ్వబడినవి.

ఆధునిక పద్ధతుల్ని ప్రయోగించి ఆహారోత్పత్తిని అధికం చేయవలసిందిగా శ్రీ నికొడెమస్ రైతుల్ని కోరారు. వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ ఎం.వి. సూర్యారావు రైతుల్ని పరిచయం చేశారు. శ్రీ వై.ఎస్.ఎన్. మూర్తి కూడ ప్రసంగించారు.

ఎర్ర కాలువ వరదలు

ఎర్ర కా